జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | బుధవారం 2 ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 207 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సంక్షేమం, అభివృద్ధి
# సమానంగా చేస్తా



- బాపట్ల సభలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు
- 'గతంలో బటన్ నొక్కామని చెప్పారు
- మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం
- ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా
- ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా

**ప్రజాజ్యోతి బాపట్ల**

కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బాపట్ల జిల్లాలో పర్యటించిన సీఎం.. చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి.. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగొల్లపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం చేశారు. 'గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్' అని చెప్పుకొచ్చారు. మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని తెలిపారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు నిధులు తెచ్చామన్నారు. - మిగతా3లో



## స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో
# వైఎస్ జగన్ భేటీ

- పార్టీ కోసం పని చేసిన నేతలతో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం
- పార్టీ విజయానికి సహకరించిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలను వైఎస్ జగన్ స్వయంగా కలవనున్నారు.
- వారిందరికీ అభినందనలు తెలపనున్నారు వైఎస్ జగన్.

**ప్రజాజ్యోతి తాడేపల్లి**

రాష్ట్రంలోఇటీవల జరిగిన ఎంపీపీ, జడ్పీ ఉప ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసిన నేతలతో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం కానున్నారు. పార్టీ విజయానికి సహకరించిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలను వైఎస్ జగన్ స్వయంగా కలవనున్నారు. వీరితో రేపు(బుధవారం) ప్రత్యేకంగా సమావేశమై.. వారిందరికీ అభినందనలు - మిగతా3లో



## రాజకీయాలు నాకు ఫుల్‌టైం జాబ్ కాదు

- సీఎం యోగి ఆదిత్యనాథ్
- భవిష్యత్తులో యోగి దేశ ప్రధాని అవుతారని వినిపిస్తున్న ఊహాగానాలకు ఆయన చెక్ పెట్టేశారు
- ఉత్తర్‌ప్రదేశ్ ప్రజలకు సేవ చేయడమే తన ప్రాథమిక బాధ్యత
- రాజకీయాలు తనకు ఫుల్‌టైం ఉద్యోగం కాదు
- వ్యక్తిగతంగా తాను ఒక సాధువు
- రాజకీయాల్లో టైం ఫ్రేమ్ ఏమీ లేదు

# స్మార్ట్ రేషన్ కార్డులు



- ఏపీలో కొత్త రేషన్ కార్డులపై బిగ్ అప్డేట్
- మే నెల నుంచి పంపిణీకి ఆదేశాలు
- దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభం
- వాట్సప్ ద్వారానూ ధాన్యం విక్రయించే అవకాశం
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**ప్రజాజ్యోతి అమరావతి**

ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ ఏపీ సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని - మిగతా3లో



## ఏప్రిల్ చివరినాటికి బీజేపీకి కొత్త అధ్యక్షుడు!

- ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలు ముగిసిన వెంటనే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ ప్రారంభం
- వారం రోజుల్లో రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నట్లు సదరు వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు
- 19 రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించిన తర్వాత.. పార్టీ తదుపరి జాతీయ అధ్యక్షుడి కోసం ప్రక్రియ ప్రారంభం



## లోక్‌సభకు వక్ఫ్ బిల్లు.. బీజేపీ ఎంపీలకు విప్

- పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమైన బీజేపీ
- బీజేపీ ఎంపీలంతా లోక్ సభలో ఉండాలంటూ విప్ జారీ
- వక్ఫ్ సవరణ బిల్లును మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్ సభలో ప్రవేశపెట్టనున్నారు
- బిల్లు చట్టరూపం దాల్చాలంటే ఈలోగానే ఉభయ సభల ఆమోదం పొందాల్సి ఉంటుంది

# ఏప్రిల్ 06న శ్రీవారి ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం

## ఏప్రిల్ 07న శ్రీరామపట్టాభిషేకం

**తిరుమల ఏప్రిల్ 1**

తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 06వ తేదీన శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 9 నుండి 11 గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీ సీతా లక్ష్మణ సమేత హనుమంతుల వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అర్చకులు రంగనాయక మండపంలో, వేదమంత్రోచ్ఛరణల నడుమ అభిషేకం చేస్తారు. కాగా సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు హనుమంత వాహనసేవ జరగనుంది. ఆ తరువాత రాత్రి 9 నుండి 10 గంటల నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహించనున్నారు. అదేవిధంగా, ఏప్రిల్ 07న శ్రీ రామ పట్టాభిషేకాన్ని పురస్కరించుకుని, రాత్రి 8 నుండి 9 గంటల నడుమ బంగారువాకిలి చెంత ఆలయ అర్చకులు శ్రీరామ పట్టాభిషేక ఆస్థానాన్ని నిర్వహించనున్నారు.




# ప్రజాస్వామ్యం వద్దు... రాచరికమే ముద్దు



**ఖట్మాండూ :** ఒకప్పుడు ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యంగా ఉండిన నేపాల్‌లో ఇప్పుడు రాచరిక వ్యవస్థను పునరుద్ధరించాలన్న డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. రాచరికాన్ని పునరుద్ధరించాలని, తమ రాజు జ్ఞానేంద్ర షా తిరిగి రావాలని కోరుతూ నేపాల్ ప్రజలు కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. రాజధాని ఖాట్మండూ వీధుల్లో వేలాది మంది రోడ్లపైకి వస్తున్నారు. కొన్నేళ్లుగా దేశంలో కొనసాగుతున్న రాజకీయ అస్థిర పరిస్థితులతో విసిగిపోయామని, తమకు మిగిలివున్న ఆప్షన్ 'రాజు తిరిగి రావడమే..' అని ఆందోళనకారులు నినదిస్తున్నారు. నేపాల్‌లో దాదాపు రెండున్నర శతాబ్దాల పాటు కొనసాగిన రాచరిక పాలన 2008లో అంతమై.. ప్రజాస్వామ్య పాలన మొదలైంది. అనంతరం కాలంలో రాజకీయ అస్థిరత కారణంగా అనేక ప్రభుత్వాలు మారాయి. రాజు జ్ఞానేంద్ర దిగిపోయిన తర్వాత ప్రజలు 17 ఏళ్లలో 13 ప్రభుత్వాలను చూశారు. సంస్కరణలను అమలు చేయడానికి లేదా స్పష్టమైన దార్శనికత చూపేందుకు ఏ ప్రభుత్వం కూడా పదవీ కాలం చివరి వరకు కొనసాగలేదు. అవినీతి కుంభకోణాలు ఎక్కువయ్యాయి.రెండు శతాబ్దాలకు పైగా నేపాల్‌ను షా వంశీకులే పాలించారు. అయితే మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారులతో కుదిరిన ఒ ప్పందం ఫలితంగా 2008లో నేపాల్‌ను హిందూ రాజ్యంనుంచి లౌకిక సమాఖ్య గణతంత్ర రాజ్యంగా మారుస్తూ ప్రత్యేకంగా ఎన్నికైన జాతీయ అసెంబ్లీ 239 ఏళ్ల రాజరిక వ్యవస్థను రద్దు చేసింది. 1996నుంచి 2006 మధ్య కాలంలో మావోయిస్టుల తిరుగుబాటు కారణంగా 17 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.రాజ్యాంగ వ్యవస్థ అయితే రద్దయింది కానీ అప్పటినుంచి నేపాల్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. బలహీన సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు కావడం, కొన్ని నెలల్లోనే కూలిపోవడం పరిపాటిగా మారిపోయింది. 2008నుంచి ఇప్పటివరకు 13 ప్రభుత్వాలు మారాయి. అయినా రాజకీయ స్థిరత్వం ఏర్పడలేదు. మరోవైపు నేతల్లో రాజకీయ అవినీతి పెచ్చుమీరింది. దీంతో దేశ ప్రజలలో ఇప్పటి ప్రభుత్వాలపై ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఫిబ్రవరి19న ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా చిట్టచివరి రాజు జ్ఞానేంద్ర షా ప్రజలనుంచి మద్దతు కోరడం ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది.దీని తర్వాత దేశంలో ఆందోళనలు హిం సాత్మకంగా మారాయి. తాజాగా శు క్రవారం జరిగిన హింసలో ఒక జర్నలిస్టు సహా ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఆందోళనకారు లు దుకాణాలను దోచుకోవడంతో పాటు పలు వాహనాలకు నిప్పుపెట్టా రు. ఈ హింసాయుత ఘటనలకు జ్ఞానేంద్ర షానే కారణమని ఆరోపిస్తూ ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని కేపీ ఓలి అత్యవసర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. ఖాట్మండులో చోటు చేసుకుంటున్న హింసాయు త ఘటనల కారణంగా త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు కూడా.నేపాలీ ప్రజలు తిరిగి రాజరిక వ్యవస్థను కోరుకోవడం వెనుక అనేక కారణాలున్నాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. 2001లో నేపాల్ రాజకుటుంబానికి చెందిన రాజు బీరేంద్ర, రాణి ఐశ్వర్య, ఆ కుటుంబానికి చెందిన మరో ఎనిమిది మంది దారుణంగా మూకుమ్మడి హత్యకు గురి కావడం ఆ దేశ చరిత్రలో పెద్ద మలుపు. యువరాజు దీపేంద్ర తాను కోరుకు న్న యువతిని వివాహమాడడానికి కుటుంబం వ్యతిరేకత కాణంగా ఆగ్రహంతో అందరినీ చంపేసి తానూ ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో జ్ఞానేంద్ర షా నేపాల్‌కు రాజయ్యారు. అయితే నేరుగా ప్రభుత్వంపై కంట్రో ల్ సాధించడం కోసం 2005లో పార్లమెంటును రద్దు చేసి ఎమర్జెన్సీ విధించడమే ఆయన అధికారచ్యుతికి దారి తీసింది.రాజరిక పాలనను ముగింపు పలకాలంటూ 2006 ఏప్రిల్‌లో ఏడు పార్టీల నేతృత్వంలో 'జన ఆందోళన' పేరుతో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చెలరేగాయి. దీంతో ఒత్తిడికి తలొగ్గిన జ్ఞానేంద్ర పార్లమెంటును పునరుద్ధరించారు. 2008లో పుష్పకుమార్ దహల్ ప్రచండ నేతృత్వంలోని మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారుల ఆధిక్యత ఉన్న కొత్తగా ఎన్నికైన రాజ్యాంగ అసెంబ్లీ రాచరి క వ్యవస్థ రద్దుకు అనుకూలంగా ఓటు వేయడంతో నేపాల్ ఫెడరల్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ఏర్పడింది. రాజరిక వ్యవస్థలో నేపాల్ ప్రజలు వాస్తవా నికి సుఖ సంతోషాలతోనే ఉండేవారని చెప్పాలి.పాలకులు భారత ప్రభుత్వంతో అత్యంత సన్నిహిత సంబంధాలను కలిగి ఉండే వారు. అయితే మా వోయిస్టులు తిరుగుబాటు చేయడం మొదలైనప్పటినుంచీ దేశం పేదరికంలోకి జారుకుంది. అప్పటివరకు పర్యాటకులకు స్వర్గధామంగా ఉండిన నేపాల్ క్రమంగా ఆర్థిక సంక్షోభంలోకి జారుకుంది. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలేవీ నెరవేరకపోవడంతో తిరిగి రాజరిక వ్యవస్థ రావాలన్న డిమాండ్ బలపడుతూ వచ్చింది. అదే ప్రస్తుత అశాంతికి దారితీసింది. జ్ఞానేంద్రకు పెరుగుతున్నమద్దతు తిరిగి రాచరిక వ్యవస్థ ఏర్పాటుకు దారి తీస్తుందా అన్న ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం లేదు.

# రాజకీయాలు నాకు ఫుల్‌టైం జాబ్ కాదు



**న్యూఢిల్లీ:** రాజకీయాలు తనకు ఫుల్ టైం జాబ్ కాదు అని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. తానొక సాధువును మాత్రమే అన్నారు. భవిష్యత్తులో యోగి దేశ ప్రధాని అవుతారని వినిపిస్తున్న ఊహాగానాలకు ఆయన చెక్ పెట్టేశారు. పీటీఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు వ్యక్తిగత అంశాలను ఆయన వెల్లడించారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రజలకు సేవ చేయడమే తన ప్రాథమిక బాధ్యత అని, తమ పార్టీ తనకు ఆ బాధ్యత అప్పగించినట్లు చెప్పారు. ప్రధాని సామర్థ్యం ఉన్న వ్యక్తి అని మద్దతు వస్తున్న నేపథ్యంలో ఆ ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. రాజకీయాలు తనకు ఫుల్‌టైం ఉద్యోగం కాదన్నారు. వ్యక్తిగతంగా తాను ఒక సాధువునన్నారు. రాజకీయాల్లో ఎన్నాళ్లు ఉంటారన్న ప్రశ్నకు బదులిస్తూ.. దీనికి కూడా టైం ఫ్రేమ్ ఏమీ లేదన్నారు. రాజకీయం, మతం అంశాలను వివరిస్తూ.. మతాన్ని ఓ ప్రదేశానికి పరిమితి చేశారని, రాజకీయాలను కొంత మంది చేతుల్లోకి వదిలేశారని, ఇక్కడే సమస్య ఉత్పన్నం అవుతోందని సీఎం యోగి ఆదిత్యనాథ్ అభిప్రాయపడ్డారు. స్వప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తే, దాని వల్ల సమస్యలు ఉత్పన్నం అవుతాయని, అందరి మంచి కోసం రాజకీయం చేస్తే, దాని వల్ల సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయన్నారు. ఒకవేళ స్వప్రయోజనాల కోసం మతాన్ని వాడుకుంటే, అప్పుడు అది కొత్త సవాళ్లను సృష్టిస్తుందని, ఒకవేళ ఎవరైనా ఉన్నత ఆశయాలకు అంకితం అయితే, అప్పుడు ప్రగతి ద్వారాలు తెరుచుకుంటాయన్నారు. భారతీయ సంప్రదాయంలో మతానికి, స్వప్రయోజనానికి సంబంధం లేదన్నారు. భారతీయ తత్వ బోధనలో మతాన్ని స్వప్రయోజనాలతో లింక్ చేయలేదన్నారు. భారతీయ మతతత్వం రెండు అంశాలను బోధిస్తుందన్నారు. ప్రాపంచిక జీవనంలో ప్రగతితో పాటు ఆధ్యాత్మిక విముక్తి కల్పిస్తుందన్నారు. రెండు విధానాల్లోనూ సేవాభావం ఉందన్నారు. కానీ రాజకీయాలతో మాత్రం కేవలం సేవా శక్తిని చాటవచ్చు అని యోగి తెలిపారు. మతప రమైన వ్యక్తిగా ఉంటారా లేక రాజకీయవేత్తగా భావిస్తారా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. తాను ఒక పౌరుడిగా పనిచేస్తు న్నానని, తనకు తాను ప్రత్యేకమైన వ్యక్తిగా భావించకోవడం లేదన్నారు. ఒక పౌరుడిగా తనకు రాజ్యాంగ బాధ్యతలు ముందుంటా యన్నారు. తనకు దేశమే ముఖ్యమన్నారు. దేశం సురక్షితంగా ఉంటే, అప్పుడు మతం సేఫ్‌గా ఉంటుందని, మతం భద్రంగా ఉంటే, అది సంక్షేమానికి దారి తీస్తుందని సీఎం యోగి వెల్లడించారు. వందేళ్ల వారసత్వానికి ప్రతీకగా నిలవాలనుకుం టున్నారా అని అడిగిన ఓ ప్రశ్నకు బదులిస్తూ.. పేరు కోసం పనిచేయడం లేదని, తాను చేసే పనులు గుర్తుండిపోవాల న్నారు. పేర్లతో ఐడెంటిటీ కాదు, పనితో ఐడెంటిటీ ఉండాలని ఆదిత్యనాథ్ తెలిపారు.

## కథువాలో కూంబింగ్ ఆపరేషన్.. ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య కాల్పులు



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని కథువాలో కూంబింగ్ ఆపరేషన్ జరుగుతున్నది. ఉగ్రవాదుల కోసం వేట కొనసాగిస్తున్నారు. ముగ్గురు మిలిటెంట్లు.. పంజతీర్థ-బరోటా ప్రాంతంలో దాక్కున్నట్లు తేలింది. దీంతో వారి కోసం గాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య ఫైరింగ్ జరుగుతోంది. మార్చి 31వ తేదీన కథువాలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ తర్వాత ఇవాళ పలు భద్రతా దళాలు.. కథువా అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నది. మార్చి 23వ తేదీన అంతర్జాతీయ సరిహద్దు వద్ద ఉన్న నర్సరీలో ముగ్గురు ఉగ్రవాదులు ఎదురుపడ్డారు. అయితే ఆ ముగ్గురూ పరారీ అయ్యారు. నాలుగు రోజుల తర్వాత కథువాలో ఉన్న సన్యాల్ బెల్ట్ వద్ద మళ్లీ ఎదురుపడ్డారు. దీంతో అక్కడ ఎదురుకాల్పులు జరిగాయి. ఆ సమయంలో నలుగురు పోలీసులతో పాటు మరో ముగ్గురు మృతిచెందారు. కథువా అడవుల్లో ఉన్న ఉగ్రవాదులు ఎప్పటికప్పుడు తమ లొకేషన్ మారుస్తూ పరారీ అవుతున్నారు. ఆర్మీ, పోలీసు, ఎస్ఓజీ, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్ దళాలు ప్రస్తుతం కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. రుయి, జుథానా, ఘాటీ, సన్యాల్, బిల్లవార్ అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ జరుగుతున్నది.

## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు.. 13 మంది మృతి




**బనస్కాంత:** గుజరాత్‌లోని బనస్కాంతలోని అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీసాలోని జీఐడీసీ ప్రాంతంలోని ఒక బాణసంచా కర్మాగారంలో మంగళవారం ఉదయం ఈ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 13 మంది మృతి చెందారు. బాయిలర్‌లో పేలుడు సంభవించడంతో మంటలు చెలరేగాయి. ఈ ?ప్రమాదంలో ప్రాథమికంగా ముగ్గురు మృతిచెందారని భావించారు. అయితే ఆ తరువాత మరో పది మృతదేహాలు లభించడంతో మృతుల సంఖ్య 13కి చేరింది. ఈ ప్రమాదంలో ఐదుగురు గాయపడ్డారు. బాధితులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఫ్యాక్టరీలోని మండే పదార్థాల కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. రెస్క్యూ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. స్థానిక ఎమ్మెల్యే ప్రవీణ్ మాలి సహా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. పేలుడు కారణంగా భవనంలోని కొంత భాగం కూలిపోయిందని ప్రవీణ్ మాలి తెలిపారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణం ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏప్రిల్ చివరినాటికి బీజేపీకి కొత్త అధ్యక్షుడు!



ఏప్రిల్ చివరి నాటికి భారతీయ జనతాపార్టీకి నూతన జాతీయ అధ్యక్షుడు ఎన్నిక కానున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలు ముగిసిన వెంటనే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. రానున్న వారం రోజుల్లో ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమబెంగాల్ సహా మిగిలిన రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నట్లు సదరు వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. పార్టీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న సంస్థాగత ఎన్నికలు సజావుగా సాగుతున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. 19 రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించిన తర్వాత.. పార్టీ తదుపరి జాతీయ అధ్యక్షుడి కోసం ప్రక్రియ ప్రారంభమవుతుంది. అయితే, ఇప్పటికే 13 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. ఆయా రాష్ట్ర అధ్యక్షుల పేర్లను కూడా ప్రకటించారు. ఈ నేపథ్యంలో మిగిలిన రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను కూడా ప్రకటించిన అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియను ప్రారంభించనున్నారు. అది ఈ నెల చివరినాటికి పూర్తవుతుందని సమాచారం. ఏప్రిల్ చివరికి జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా, ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఉన్న విషయం తెలిసిందే. 2020లో ఆయన బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఇక ఇటీవలే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నడ్డాను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగానూ వ్యవహరిస్తున్నారు. ఇక పార్టీ చీఫ్ పదవీకాలం మూడు సంవత్సరాలే. దీంతో ఇటీవలే ఆయన పదవీకాలం ముగిసింది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నడ్డా పదవీకాలాన్ని పొడిగించారు. బీజేపీ తొలి అధ్యక్షుడిగా అటల్ బిహారీ వాజ్‌పేయి 1980 నుంచి 1986 వరకు పనిచేశారు. లాల్ కృష్ణ అద్వాణి పలుమార్లు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 1986-1990, 1993-1998, 2004-2005 వరకు ఆయన ఆ పదవీ బాధ్యతలు నిర్వహించారు. మురళీ మనోహర్ జోషి 1991 నుంచి 1993 వరకు, కుషబావు థాకరే 1998 నుంచి 2000 వరకు, బంగారు లక్ష్మణ్ 2000 నుంచి 2001 వరకు, కె జానాకృష్ణమూర్తి 2001 నుంచి 2002 వరకు, ఎం వెంకయ్యనాయుడు 2002 నుంచి 2004 వరకు, రాజ్‌నాథ్ సింగ్ 2005 నుంచి 2009 వరకు, 2013 నుంచి 2014 వరకు, నితిన్ గడ్కరి 2010 నుంచి 2013 వరకు, అమిత్‌షా 2014 నుంరి 2017 వరకు, 2017 నుంచి 2020 వరకు అధ్యక్షులుగా పనిచేశారు. జేపీ నడ్డా 2020 జనవరి 20న పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అప్పటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు.

## భారత్?-చైనా అధ్యక్షులు అభినందనలు తెలుపుకున్న వేళ

**బీజింగ్:** గతంలో భారత్-చైనా అంటే ఒక యుద్ధ వాతవారణమే కనిపించేది. భారత్ తో పాకిస్తాన్ ఏ రకంగా కయ్యానికి కాలు దువ్వుతుందో ఆ రకంగానే ఉండేది చైనాతో కూడా. అయితే భారత్-చైనా సంబంధాలు ఇప్పుడు దాదాపు మెరుగైన స్థితిలోనే కనిపిస్తున్నాయి. గత కొన్నేళ్ల నుంచి ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం ఎక్కడా కనిపించకపోవడమే ఇందుకు ప్రధాన ఉదాహరణగా చెప్పొచ్చు. అయితే భారత్ తో స్నేహ హస్తం కోసం చైనా కొన్ని నెలల నుంచి ఎదురుచూస్తోంది. భారత్ తో కలిసి ఎలిఫెంట్ డ్రాగన్ డ్యాన్స్ చేయాలంటూ ఇప్పటికే చైనా చాలా సార్లు స్నేహ హస్తాన్ని ఇవ్వమని నేరుగానే అడిగేసింది. దీనికి భారత్ కూడా సానుకూలంగానే స్పందించింది. చైనాతో స్నేహ పూర్వకంగా కలిసి పని చేయడానికి తమకు ఎటువంటి అభ్యంతరాలు లేవని ప్రధాని మోదీ కూడా ఇటీవలే స్పష్టం చేశారు. ఇరు దేశాలది ఘనమైన చరిత్ర అని, ప్రపంచ జీడీపీలో ఇరు దేశాలది సగం వాట ఉందంటే భారత్-చైనాలు ఎంత బలమైన దేశాలో అర్థం చేసుకోవచ్చని కూడా ఆ సందర్భంలో మోదీ పేర్కొన్నారు. భారత్ చైనాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు మొదలై 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఇరు దేశాల అధ్యక్షుడు మంగళవారం అభినందనలు తెలుపుకున్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ మాట్లాడారు. ఈ క్రమంలోనే ఇరు దేశాల అధ్యక్షులు ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. ఇరు దేశాలు మరింత స్నేహ పూర్తకంగా కలిసి పని చేయాలని, భారత్ చైనాల బంధం ఎలిఫెంట్ డ్రాగన్ టాంగో రూపంలో ఉండాలని ఈ సందర్భంగా జిన్ పింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు దేశాల సంబంధాలు శాంతియుతంగా, స్నేహపూర్వకంగా మారడానికి మార్గాలను కనుగొనాలని, అంతర్జాతీయ వ్యవహారాల్లో కమ్యూనికేషన్ తదితర వాటిల్లో మరింతగా పెంచుకోవాలని జిన్‌పింగ్ సూచించారు. సరిహద్దు ప్రాంతాలలో శాంతిని కాపాడడంలో భారత్‌తో కలిసి పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నానని అన్నారు

## లోక్‌సభకు వక్ఫ్ బిల్లు.. బీజేపీ ఎంపీలకు విప్

**ఢిల్లీ:** వక్ఫ్ సవరణ బిల్లును రేపు(బుధవారం) పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమైన తరుణంలో బీజేపీ ఎంపీలకు విప్ జారీ చేసింది ఆ పార్టీ అధిష్టానం. రేపు తప్పనిసరిగి బీజేపీ ఎంపీలంతా లోక్ సభలో ఉండాలంటూ విప్ జారీ చేసింది. అయితే ఈ బిల్లును ఇండియా కూటమి పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. బిల్లు రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. వక్ఫ్ సవరణ బిల్లును మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్ సభలో ప్రవేశపెట్టనున్నారు. బుధవారం మధ్యాహ్నం గం. 12.15 ని.లకు వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో చర్చ ప్రారంభం కానుంది. దీనిపై ఎనిమిది గంటలపాటు చర్చ జరపనున్నారు ఎంపీలు. ఈ బిల్లుకు అనుకూలంగా 298 మంది ఎన్డీఏ ఎంపీలు ఉన్నారు. ఈ క్రమంలోనే బీజేపీ ఎంపీలంతా లోక్ సభకు హాజరుకావాలని విప్ జారీ చేశారు. బిల్లు చట్టరూపం దాల్చాలంటే ఈలోగానే ఉభయ సభల ఆమోదం పొందాల్సి ఉంటుంది. బిల్లును ప్రవేశపెట్టడంపై రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడి చర్చించనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే సూచనప్రాయంగా తెలిపింది. ముస్లింల ప్రయోజనాలకు భంగకరంగా ఉన్న ఈ బిల్లు చట్ట విరుద్ధమని ప్రతిపక్ష పార్టీలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. పలు సవరణలతో పార్లమెంట్ సంయుక్త కమిటీ ఆమోదం పొందిన బిల్లుకు వ్యతిరేకంగా పలు ముస్లిం సంస్థలు ర్యాలీలు సైతం చేపట్టాయి.

# స్మార్ట్ రేషన్ కార్డులు

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. గత జగన్ ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

**24 గంటల్లోపు నగదు జమ..**

ఇవాల్టి నుంచి దీపం 2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్లు చమురు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 35 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు ఒక భరోసా ఇస్తూ వారికి 24 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ చేశామని అన్నారు. రూ.8 వేల 279 కోట్లు ధాన్యం కొనుగోలు చెల్లింపులు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

**రేషన్ బియ్యం స్మగ్లింగ్..**

5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నామని తెలిపారు. రబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నామని అన్నారు. పీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను చేర్చామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి



దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేశారు. ఎండీయూల కొనుగోలు ఓ పెద్ద కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు.దీనిపై విచారణ జరుగుతోందని.. త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు.

**జగన్ ప్రభుత్వంలో అవినీతి..**

గత జగన్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లలో కూడా అవినీతి జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రైతులు ధాన్యాలను అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో వాట్సాప్ , జీపీఎస్‌లను సాంకేతికంగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. రైతులే వారికి నచ్చిన మిల్లుల వద్ద ధాన్యం అమ్ముకునేలా అవకాశం కల్పించామని చెప్పారు. ఈ సీజన్‌లో చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మాటిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వలో మాదిరిగా ధాన్యం కొనుగోలు చేయలేదని అన్నారు. రబీ సీజన్‌లో రైతులకు ఒక భరోసా కల్పిస్తూ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

**రైతు సహాయక కేంద్రాల ఏర్పాటు...**

రబీలో 13 లక్షలు 50 వేల మెట్రిక్ టన్నులు పంట వస్తుందని అంచనా వేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సివిల్ సప్లై నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా 2900 రైతు సహాయక కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 12 వేల మంది సిబ్బంది అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం 2 పథకం అమలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

**రెండో సిలిండర్ బుక్ చేసుకోండి..**

ఈ నెల ఒకటో తేదీ నుంచి దీపం 2 పథకం కింద రెండో సిలిండర్ బుక్ చేసుకోవచ్చని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు దీపం 2 పథకం అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధార్‌తో ఈ కెవైసీ లింక్ చేసుకోవాలని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో వాహనాల కొనుగోళ్లలో కూడా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 44 వేల 394 ప్రభుత్వ పాఠశాలలకు సూపర్ ఫైన్ బియ్యాన్ని మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

# రాధకు అచ్చిరాని రాజకీయాలు

**విజయవాడ :** వంగవీటి రంగా హత్య తర్వాత ఆ కుటుంబంలో ఎవరికీ రాజకీయాలు పెద్దగా కలసి వచ్చినట్లు కన్పించడం లేదు. ఒకసారి రంగా సతీమణి రత్నకుమారి, మరొకసారి కుమారుడు వంగవీటి రాధా ఎమ్మెల్యేగా గెలవడం తప్పించి తర్వాత గెలుపు పిలుపు వినిపించలేదు. ఎన్ని పార్టీలు మారి ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. తల్లీ కొడుకులకు కేవలం చెరొక సారి మాత్రమే ఎమ్మెల్యే అవకాశం లభించింది. దశాబ్దాల కాలం నుంచి రాజకీయ పదవులకు వంగవీటి కుటుంబం దూరంగానే ఉంటుంది. 2019 ఎన్నికలకు ముందు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వంగవీటి రాధాకు నాడు టిక్కెట్ కూడా దొరకలేదు. 2024 ఎన్నికల్లోనూ ఆయనకు ఎక్కడా టిక్కెట్ కేటాయించలేదు. ఇప్పుడు వంగవీటి రాధాకు ఎమ్మెల్సీగా పదవి వచ్చేది కూడా కష్టంగా మారింది. కాపు సామాజికవర్గానికి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న వంగవీటి కుటుంబాన్ని అన్ని పార్టీలూ పక్కన పెడుతున్నాయి. ప్రధానంగా టీడీపీ కూడా ఇప్పుడు పక్కన పెట్టడానికి ఎక్కువ మంది కాపులకు మొన్న అవకాశం కల్పించడమే. ఎమ్మెల్సీలుగా ఐదు పోస్టులు ఖాళీఅయినా, అదీ ఎమ్మెల్యే కోటాలో అయినా ఖచ్చితంగా ఇచ్చిన హామీ మేరకు వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి దక్కుతుందని అందరూ ఎక్స్‌పెక్ట్ చేశారు. కానీ జనసేన నుంచి కొణిదల నాగబాబు, బీజేపీ నుంచి సోము వీర్రాజులను ఆ పార్టీ నాయకత్వాలు ఎంపిక చేయడంతో వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేని పరిస్థితి టీడీపీ నాయకత్వానికి ఎదుయింది. మిగిలిన సామాజికవర్గాలకు ఇవ్వాల్సి వచ్చిందివంగవీటి రాధా 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి ఓటమిపాలయ్యారు. ప్రజారాజ్యం నుంచి తర్వాత 2014లో వైసీపీలో చేరారు. అప్పుడూ ఓటమి పాలయ్యారు. పార్టీ కూడా అధికారంలోకి రాలేకపోయింది. 2019 ఎన్నికలకు ముందు ఆయన టీడీపీలో చేరినా ఫలితం కనిపించలేదు. టీడీపీ ఓటమి పాలవ్వగా, ఆయనకు టిక్కెట్ కూడా దక్కలేదు. 2024



ఎన్నికల్లోనూ వివిధ కారణాలతో ఆయన పోటీకి దూరంగా ఉంచింది టీడీపీ అధినాయకత్వం. రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేయాలని సూచించింది. వంగవీటి రాధా రాష్ట్ర మంతటా పర్యటించారు. అనేక సభల్లో పాల్గొన్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి, అనకాపల్లి, మచిలీపట్నం,గుడివాడ ఇలా అన్ని ప్రాంతాల్లో పర్యటించారు. అధికారంలోకి రాగానే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని టీడీపీ అధినాయకత్వం స్పష్టమైన హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత వరకూ వంగవీటి రాధాకు పదవి రాకపోవడానికి అనేక కారణాలున్నాయి. వంగవీటి రాధా కంటే ఇప్పుడు కాపు సామాజికవర్గంలో పవన్ కల్యాణ్ పవర్ ఫుల్లుగా ఉన్నారు. ఆయన కాపులందరినీ ఏకతాటిపైకి తేగలిగిన నాయకుడు కావడంతో ఇక రాధాతో పనేంటి? అన్న ధోరణిలో టీడీపీ నాయకత్వం ఉన్నట్లు కనపడుతుంది. మరోవైపు జనసేన ఇచ్చే పదవులు కాపులకే అయినప్పుడు, తాము కూడా అదే సామాజికవర్గానికి ఇచ్చేదానికంటే మరొక క్యాస్ట్ కు ఇచ్చి ఆ ఓట్లను సొంతం చేసుకోవడానికి టీడీపీ నాయకత్వానికి మరొక దారి కనిపించడం లేదు. అందుకే వంగవీటి రాధా కంటే ఇప్పుడు పవన్ కల్యాణ్ ముఖ్యం కావడం, మిత్రపక్షంగా ఉండటంతో ఆయనకే ప్రయారిటీ ఇస్తారని, ఇక తమ నేతకు ఇచ్చే అవకాశం ఉండకపోవచ్చన్న భావన వంగవీటి రంగా అభిమానుల నుంచి వ్యక్తమవుతుంది.

# ఆపరేషన్ ఆకర్ష్ లో ఫుల్ జోష్

**గుంటూరు :** ఉన్నది కూటమి ప్రభుత్వమే. కానీ హవా మొత్తం వైసీపీదే అక్కడ. ఎందుకలా జరుగుతోంది? కారణాలు ఏమై ఉంటాయి? అటు నుంచి ఇటు ఆపరేషన్ ఆకర్ష్ లో ఫుల్ జోష్ కనిపిస్తోంది. కానీ ప్రత్యర్థి పార్టీని కట్టడి చేయడంలో ఎందుకంత ఫెయిల్యూర్.కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదికి కాలానికి దగ్గర పడుతోంది. అనేక ప్రాంతాల్లో వీరు పట్టు సాధిస్తోన్న పరిస్థితులు కూడా ఉన్నాయ్. పల్నాడు జిల్లాలో దాదాపు అన్ని సెగ్మెంట్లలోనూ కూటమి పార్టీ లీడర్లు ఇటు పొలిటికల్ గా అటు ప్రభుత్వ పరంగా పట్టు సాధిస్తున్న పరిస్థితులు. అయితే ఈ జిల్లాలోని ముఖ్యమైన నరసరావు పేట, మాచర్ల ప్రాంతాల్లో మాత్రం అలాంటి సీన్ కనిపించడం లేదని అంటున్నారు.పల్నాడు జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో.. టీడీపీ లీడర్లు తమదైన స్టైల్లో పార్టీ కేడర్ ని పటిష్టం చేసుకునే యత్నం చేస్తున్నారు. ప్రతిపక్ష నేతలను సైతం ఇటు వైపునకు ఆకర్షితులను చేయడంలో విజయం సాధిస్తున్నారు. అయితే నరసరావుపేటలో మాత్రం కూటమికి అనుకూల వాతావరణం ఏమంత గొప్పగా కనిపించడం లేదంటున్నారు. గత ఎన్నికల టైంలో టీడీపీ ఇక్కడ గెలిచినా.. ప్రస్తుత పరిస్థితులు మాత్రం వైసీపీకే అనుకూలంగా కనిపిస్తున్నాయి. వివిధ ప్రాంతాల్లో వైసీపీకంటే కూటమి పార్టీలే పటిష్టంగా ఉంటే.. ఒక్క నరసరావు పేటలోనే ఇలా ఎందుకు జరుగుతోంది? అన్న చర్చ నడుస్తోందిక్కడ. కూటమి పార్టీల అంతర్గత వర్గాల్లోనూ ఈ చర్చ జోరుగానే సాగుతోందట.నరసరావుపేట విషయంలో టీడీపీ అధిష్టానం ఇప్పటికే పలుమార్లు స్థానిక నేతలను పిలిపించి మాట్లాడిందట. అంతే కాదు పార్టీ పటిష్టత వ్యవహారంలో గట్టి చర్యలు చేపట్టాలనే కోరారట. అయితే నానాటికీ కూటమి పార్టీల్లో ఐక్యత తగ్గుముఖం పడుతున్నట్టు తెలుస్తోంది. దీంతో పార్టీలో తమ భవితవ్యం ఏంటో అర్థం కావడం లేదని వాపోతున్నారట స్థానిక తెలుగు తమ్ముళ్లు. ఇందుకు కారణం ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న అరవింద్ బాబు తీరేనంటున్నారు. ఈయన ఇతర నేతలను కలుపుకుపోవడంలో పూర్తిగా వెనకడుగు వేస్తున్నారనీ వాపోతున్నారు కార్యకర్తలు. తానేంటో, తన వర్గం నేతలేంటో.. అన్నట్టుగా ఈయన ధోరణి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్థానిక టీడీపీ లీడర్లు.పైకేమో మనమంతా ఒక్కటేనంటారట. అదే లోలోన మాత్రం.. సామాజిక వర్గాల వారీగా భారీ ఎత్తున విబేధాలు నడుస్తున్నాయట. దీంతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఇక్కడ వ్యవహారం సాగుతోందని చెబుతున్నారు. దీంతో ఏదైనా కార్యక్రమం జరిగితే.. కూటమినేతలు కలసికట్టుగా హాజరైన దాఖాలేలేవు. దీన్నిబట్టీ ఇక్కడ వీరి మధ్య ఎంత ఐక్యత ఉందో ఊహించుకోవచ్చంటున్నారు కార్యకర్తలు.నరసరావుపేట ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయో చెప్పడానికి ఇటీవలి ఎంపీపీ ఎన్నికలే.. ఒక ఉదాహరణగా చెబుతున్నారు విశ్లేషకులు. పార్టీ సంగతి అటుంచి తన వర్గాన్ని కాపాడుకోవడంలో మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజయవంతం అవుతున్నారనీ అంటున్నారు. వైసీపీ నిర్వహించిన ఫీజు పోరులో గోపిరెడ్డి స్థానిక విద్యార్థులను మొబిలైజ్ చేయడంలో గొప్పగానే సక్సెస్ సాధించారన్న మాట వినిపిస్తోంది.క్యాంపు రాజకీయాలే కావచ్చు, మరేదైనా కార్యక్రమాలు కావచ్చు.. నిజయోజవర్గంలోని ఇతర వైసీపీ నేతలను ఆకర్షించడంలో కూటమి లీడర్లు సక్సెస్ అవుతున్నారు. కానీ, నరసరావుపేట-ఎంపీపీ ఎలెక్షన్ల వ్యవహారం చూస్తే అక్కడెలాంటి పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చంటున్నారు. ఎమ్మెల్యే ఎంత చొరవ చూపినా ఆయనకు సహకరించడానికి ఇక్కడ కూటమి లీడర్లు.. సిద్ధంగా లేనట్టు సమాచారం. పార్టీ ఒకటే కానీ, వర్గాలు మాత్రం రెండు మూడుగా ఉన్నట్టు తెలుస్తోంది. దానికి తోడు కూటమిలో వివిధ పక్షాలు ఒకే వేదికపై రావడానికి ఇష్టత చూపక పోవడంతో.. వైసీపీ తన హవా కంటిన్యూ చేస్తోందట.ఇక మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎన్నికల ఫలితాల వరకూ పటిష్టంగానే కనిపించారు. కానీ, రిజల్ట్స్ తర్వాత ఆయన పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదని సమాచారం. ఇందుకుగల కారణాలేంటని ఎవరికి వారు విశ్లేషించుకుంటున్నారట.రాజకీయంగా, ప్రభుత్వ పరంగా ఇతర ప్రాంతాల్లో కూటమి పటిష్టత ఎలాగున్నా మాచర్లలో మాత్రం తీవ్ర నిరాశాజనకంగా ఉన్నట్టు తెలుస్తోంది. సొంత పార్టీ కార్యకర్తలే తీవ్ర నిరాశా నిస్పృహలు కనబరుస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి మెజార్టీ తీసుకురావడంలో.. మార్చర్ల నియోజకవర్గం మంచిగానే సక్సెస్ సాధించింది. కానీ, స్థానిక రాజకీయ స్థితిగతుల్లో పట్టు సాధించడంలో మాత్రం ఇంకా వెనకంజలోనే ఉన్నట్టు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత పరిస్థితులను ఎలా కంట్రోల్ చేస్తారు? ప్రత్యర్థి వర్గానికి చెందిన నేతలను ఎలా కట్టడి చేస్తారు? అన్నదిక్కడ ప్రశ్నార్థకంగానే ఉందట. అసలే కూటమి అంటే ఏక పార్టీ కాక పోవడం. టీడీపీలోనూ రకరకాల వర్గాలుగా తయారు కావడంతో.. సమస్య జటిలంగానే ఉన్నట్టు అంచనా

## సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తా



-మొదటిపేజీ తరువాయి

విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు.

2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు. వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇస్తామన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు.

అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని.. లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా సాయం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్‌కు అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారని చెప్పుకొచ్చారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని.. ఇప్పుడు వారి వద్ద రూ.35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయని తెలిపారు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్‌ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామన్నారు. ఐదేళ్లలో ఇళ్లులేని అందరికీ ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో వైఎస్ జగన్ భేటీ

-మొదటిపేజీ తరువాయి

తెలపనున్నారు వైఎస్ జగన్. టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, దౌర్జన్యాలు, కిడ్నాప్‌లు చేసినా, కేసులు పెట్టి వేధించినా.. అన్ని ఇబ్బందులను గట్టిగా ఎదుర్కొని పార్టీ కోసం నిలబడి పోరాడిన వారి అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాల్లోని 8 నియోజకవర్గాల్లోని వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులతో పాటు, కో%-%ఆప్షన్ సభ్యులు హాజరవుతారు. ఇటీవలి స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో చోటు చేసుకున్న అప్రజాస్వామిక పరిణామాలు చర్చించడంతో పాటు, భవిష్యత్ కార్యాచరణపైనా సమావేశంలో పార్టీ అధ్యక్షుడు దిశా నిర్దేశం చేస్తారు. ముఖ్యంగా కష్టకాలంలో పార్టీ కోసం అన్ని కష్టాలు ఎదుర్కొని నిలబడిన నాయకులు, ప్రజా ప్రతిన్యిధులకు మరింత స్ఫూర్తినిచ్చేలా ఈ సమావేశం నిర్వహిస్తున్నారు.

## పవన్ కామెంట్స్‌తో కాపులు రగిలిపోతున్నారటగా



**ఏలూరు :** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై కాపు సామాజికవర్గం ఆగ్రహంగా ఉన్నట్లు కనపడుతుంది. తరచూ ఆయన చేస్తున్న వ్యాఖ్యలు తననే కాకుండా కాపు సమాజికవర్గాన్ని కించపర్చే విధంగా ఉన్నాయన్న ఆవేదన వారిలో కనపడుతుంది. నిన్న అమరావతిలో జరిగన పీ4 పథకం ప్రారంభం కార్యక్రమంలో కూడా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ట్యాగ్ చేస్తూ కొందరు సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెడుతున్నారు. మన వద్ద సత్తా లేనప్పుడు.. సత్తా, ప్రతిభ, బలం , సమర్థత, తెలివితేటలు ఉండే నాయకుడికి మద్దతివ్వాలని తాను అనుకున్నట్లు ఆయన చంద్రబాబును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఆయనకు మద్దతు ఇస్తే ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని చేసిన వ్యాఖ్యలు తమకు ఇబ్బందికరంగా మారాయంటున్నారు... ఆంధ్రప్రదేశ్ లో అధిక శాతం కాపు సామాజికవర్గ ఓటర్లున్నారు. కొన్ని జిల్లాల్లో వారే శాసిస్తారు. కాపులు ముఖ్యమంత్రి కావాలని గత కొంతకాలంగా కోరుకుంటున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కావడం లేదు. టీడీపీ అధికారంలోకి వస్తే కమ్మ, వైసీపీ అధికారంలోకి వస్తే రెడ్డి సామాజికవర్గం తప్ప కాపులుకు అవకాశం ఉండదు. అలాంటి సమయంలో జనసేన పార్టీని తమ సొంత పార్టీగా భావించామని, అధికారం దిశగా అడుగులు వేయాలి తప్పించి, ఒకరి చేయి కింద నీళ్లు తాగడమేంటని కొందరు నేరుగా సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. సత్తా లేదని ఒప్పుకోవడమంటే రాజకీయంగా విఫలమయినట్లేగా? అని మరికొందరు నేరుగానే నిలదీస్తున్నారు 2008లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టినప్పుడు కూడా కాపు సామాజివర్గం ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది. అయితే అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కావడంతో పెద్దగా ప్రజారాజ్యానికి జనం నుంచి ఆమోదం లభించలేదు. చిరంజీవి చరిష్మా కూడా నాడు సరిపోకపోవడంతో కేవలం పద్దెనిమిది సీట్లకే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీంతో తర్వాత ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్ లో చిరంజీవి విలీనం చేయడాన్ని కూడా కొందరు తప్పుపట్టారు. ఇప్పుడు తమ్ముడు కూడా తెలుగుదేశంతో జత కలసి తన పార్టీని తానే కించపర్చుకునే విధంగా మాట్లాడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. సత్తా లేదని చెప్పడం అంటే ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తలు, అభిమానులను కించపర్చడమే కదా? అని వారు అంటున్నారు. పవన్ కల్యాణ్ కేవలం చంద్రబాబును పొగడ్తలకే పరిమితమయినట్లు కనిపిస్తుందని, కనీసం హామీలు అమలు చేయాలని నిలదీసే శక్తిని కూడా కోల్పోయిన పవన్ కల్యాణ్ తన బలహీనతను ఇలా బయటపెట్టుకుంటున్నారన్న విమర్శలు నెట్టింట జోరుగా వినిపిస్తున్నాయి. మిత్రపక్షంగా ఒకసారి ప్రశంసలు కురిపించడం వేరు. కానీ వీలు చిక్కినప్పుడల్లా పొగడ్తలతో ముంచెత్తడమంటే పార్టీ క్యాడర్ ను నిరాశలోకి నెట్టడమేనని, అలాగే వెన్నుదన్నుగా నిలిచిన కాపు సామాజికవర్గాన్ని కూడా కించపర్చినట్లేనన్న అభిప్రాయం సోషల్ మీడియాలో వ్యక్తమవుతుంది. సత్తా లేకపోతే.. ఎందుకు పార్టీ పెట్టాలి? ఎందుకు పోటీ చేయాలి? అని కొందరు ఆగ్రహంతో ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద పవన్ సద్దుద్దేశ్యంతో చేసిన వ్యాఖ్యలు కూడా బయటకు వెళ్లేసరికి అవి వేరే రూట్ కు వెళుతున్నట్లు కనిపిస్తుంది.

## సంపాదకీయం

# కులదురహంకారానికి సమిధలు

మహిళలపై జరుగుతోన్న హింస ప్రపంచంలోనే అత్యంత పెద్ద ఎత్తున సాగుతోన్న మానవ హక్కుల ఉల్లంఘన అంటోంది ఐక్యరాజ్య సమితి. ప్రతి పదకొండు నిమిషాలకు ఓ మహిళ లేదా బాలిక మరణం ఆమె సన్నిహితుల చేతుల్లోనే జరుగుతోం దంటున్నాయి ఐరాస నివేదికలు. మహిళలపై అనేక రూపాల్లో జరిగే హింసలో అంతగా చర్చకు రానిది మాతృత్వ హింస. భారతదేశంలో అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్లు ఆందోళనకర స్థాయికి పెరిగాయి. దీనివల్ల గౌరవప్రదమైన మాతృత్వ హక్కు ప్రమాదంలో పడుతున్నది.మద్రాసు ఐఐటి జరిపిన ఒక పరిశోధన ప్రకారం ప్రయివేటు ఆస్పత్రులలో సిజేరియన్ ప్రసవాలు 40.9శాతం నుండి 47.4 శాతానికి 6.5శాతం పెరిగాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం అసోం,ఒడిశా,తెలంగాణ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని ప్రయివేటు ఆసుపత్రులలో ఇవి 70శాతాన్ని మించిపోయాయి.సిజేరియన్ ప్రాణ రక్షక చికిత్స.కానీ అనవసరపు సిజేరియన్ వల్ల తల్లీబిడ్డలకు పలు సమస్యలు ఎదురవు తాయి.రక్తం కోల్పో వడం,ఇన్‌ఫెక్షన్, కోలుకోవ డానికి ఎక్కువ రోజులు పట్టడం,బిడ్డలకు పాలివ్వడంలో ఆలస్యం, తర్వాత గర్భధారణలో సమస్యలు వంటివి.ప్రతి వైద్యశాలలో గతేడాది సిజేరియన్ ప్రసవాల శాతాన్ని నోటీసు బోర్డుపై ప్రదర్శించాలన్న నిబంధన విధిస్తే ఈ అంశంపై గర్భవతి విజ్ఞతతో కూడిన నిర్ణయం తీసుకొనే అవకాశం కలుగుతుంది. అయితే మహిళలపై భౌతికంగానే కాదు ఆన్‌లైన్‌లోనూ వేధింపులు పెరుగుతున్నాయి. కట్టూ, బొట్టూ, నడత అన్నింటినీ జడ్జ్ చేస్తూ ట్రోలింగ్ చేస్తున్నారు.ఈ తరహా వేధింపులు స్త్రీలను మానసికంగా కుంగదీస్తూ, కొన్నిసార్లు చావు అంచుల వరకూ తీసుకెళ్తున్నాయి.కృత్రిమ మేధస్సు (ఎఐ)ను కూడా మహిళలను వేధించేందుకు దుర్వినియోగం చేస్తున్నారు.ఇందుకు డీప్‌ఫేక్ ట్రెండ్ ఒక ఉదాహరణ. నగ చిత్రాలతో వేధింపులు ఎక్కువ కావటం వల్ల మహిళలు, ముఖ్యంగా బాలికలు, ఆత్మహత్య చేసుకుంటున్న ఉదంతాలు పెరుగుతున్నాయి. భారతదేశంలోని నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ఆర్థిక నేరాలతో పాటు నగచిత్ర వేధింపులపై కూడా మరింత దృష్టి పెట్టాలి. సోషల్ మీడియాను ఒక సాధనంగా వాడుకుంటూ మహిళలను రాజకీయాల నుంచి దూరం చేయాలనే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. అజ్ఞాతంగా కామెంట్ చేయగలిగే అవకాశం ఉండటంతో,ట్రోలర్లు ధైర్యంగా ఎలాపడితే అలా రాస్తున్నారు.మహిళల గురించి రాసేప్పుడు ఈ ధైర్యం ఇంకా ఎక్కువ ప్రదర్శిస్తున్నారు.తరతరాలుగా ముదిరిపోయిన పురుషాధిక్యతా ధోరణే ఇందుకు కారణం.ఈ ధోరణికి అడ్డుకట్ట వేయకపోతే మహిళలు ప్రజా క్షేత్రంలోకి,పరిపాలనా రంగంలోకి రావడానికి వెనుకాడతారు.దీనికి అడ్డుకట్ట పడాలంటే ట్రోలర్స్,ఫేక్ ఖాతాదారుల విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిం చాలి. కొత్తగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టంలో యువత తమ జీవిత భాగస్వామిని స్వేచ్ఛగా ఎంపిక చేసుకునే హక్కును హరించారు. కులం లేదా ఆస్తి కారణంగా ప్రేమ వివాహాల విషయంలో మోసం చేసినా నేరంగా పరిగణించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. లవ్ జిహాద్ పేరిట మతాంతర వివాహాలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నారు. ఉత్తరప్రదేశ్‌తో పాటు దేశంలో,మన రాష్ట్రంలో కూడా కులదురహంకార హత్యలు పెరిగాయి. కుల,మత ఉన్మాదాలు వ్యాప్తి చెందుతున్నాయి. స్త్రీలపై లైంగికదాడులు,హింస పెరుగుతున్నాయి. దాంతో ఆడపిల్లల చదువుకు,ఉపాధికి ఆటంకాలు వస్తున్నాయి. యునెస్కో ప్రకారం ఆడపిల్లలు చదువును మానేయడానికి ముఖ్యమైన కారణం హింస అని చెప్పింది.ఆడపిల్లలు చదువుకోవడానికి మంచి విద్యావ్యవస్థ,భద్రత అవసరం. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న లైంగికదాడులూ, అమానుషాలూ, దాడులూ, దౌర్జన్యాలూ ప్రతి ఒక్కరి మనసునూ కదిలించేలా ఉన్నాయి.కారణాలు కాలాలు, ప్రాంతాలు పాత్రలు వేరైనా ఈ దారుణ దృశ్యాలన్నింటిలోను బాలికలు,మహిళలే సమిధలు కావడం విషాదం. పురుష దురహంకారము, కుల క్రౌర్యమూ వేయి చేతులు చాచి అమాయక మహిళలను బలితీసు కోవడం నాగరిక సమాజం సిగ్గుతో తలదించు కోవాల్సిన చర్య. ఇన్ని జరుగుతున్నా ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ఖండనలకు, ప్రకటనలకు మాత్రమే పరిమితం కావడం బాధ్యతారా హిత్యానికి, రాజకీయ చిత్తశుద్ధి లేమికి నిదర్శనం. అపురూపంగా చూసుకోవా ల్సిన ఆడపిల్లలు, మహిళల ప్రాణాలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి, పురుషాహంకా రానికి, కుల దురహంకారానికి గాల్లో దీపాల్లా కొండెక్కిపోతున్నాయి.సూటిపోటి మాటలతో కాకుల్లా పొడుచుకుతినే లోకుల మధ్య ఒంటరైంది మాత్రం ఒక మహిళే. కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న యువతకు ముఖ్యంగా మహిళలకు ఎదురయ్యే కష్టనష్టాలు, చేదు అనుభవాలు ఎన్నెన్నో?! తక్కువ కులాల వారిని పెళ్లాడిన అమ్మాయిలకు మన రాష్ట్రంలో నూ ఈ భూమ్మీద నూకలు చెల్లిపోతున్నాయి. కని,పెంచి, పెద్దచేసిన అమ్మానాన్నలే కుటుంబ గౌరవం పేరిట ప్రాణాలు హరించడం కలవరపెడుతోంది. సామాజిక అసహనం ఇప్పటికే మన రాష్ట్రంలో ఎంతలా విభ్రాంతి కలిగించే స్థాయిలో వుందో తెలుస్తోంది. ఇక్కడ కూడా మొదటగా బలవుతోంది మహిళలే. పరువు పేరిట కుల దురహంకారంతో మహిళలను మట్టి చేసే సంస్కృతి ఉత్తరాదికే పరిమితమని ఎవరైనా భావిస్తుంటే ఈ దారుణ ఉదంతాలు వారికి కనువిప్పు కల్గించాలి. ఉత్తరాది రాష్ట్రాల్లో పరువుహత్యలపై జరిగే క్రతువును ఖండించ డానికి ప్రజాప్రతినిధులు సైతం ముందుకు రారు. ఓట్లకోసం చూసీ చూడనట్టు నటిస్తుంటారు. మన రాష్ట్రంలో ఈ విషయంలో ఏవైనా భిన్న పరిస్థితులున్నాయా? అని ప్రశ్నించుకుంటే ఒళ్లు గగుర్పొడిచే సమాధానమే లభి స్తుంది. మహిళా సంఘాలు,అభ్యుదయకాముక శక్తులు అరచిగీపెట్టినా,పార్లమెంటులో చర్చ లేవదీసినా ప్రయోజనం స్వల్పం. వామపక్షాలు మరీ ముఖ్యంగా సీపీఐ(ఎం) మినహా మరెవరూ ఈ సమస్య పరిష్కారానికి, చర్చకు,చట్టరూపకల్పనకు కదలడం లేదు.గొంతు విప్పడం లేదు. ప్రస్తుతం కుల రాజకీయాలు క్రియాశీలమౌతున్న మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు పెరిగిపోతున్నాయి. కులాంతర వివాహాలకు యువతీ యువకులు ముందుకు రావడం సంతోషకరం. అయితే అలాంటి పెళ్లిళ్లు ఎలాంటి అభ్యంతరాలు లేకుండా నిలదొక్కుకోవాలంటే దళితులు, ఇతర కిందికులాల ఆర్థిక స్థితిలోనూ మార్పు రావాలి. ప్రభుత్వాలు ఇందుకు పూనుకోవాలి. పూనుకొనేలా చేసే ఉద్యమాలు రావాలి. కులదురహంకారంతో జరిగే హత్యలను అరికట్టడంపై మన ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించాలి. సెక్సువల్ అఫన్సివ్ యాక్ట్-2012, క్రిమినల్ లా అమెండ్ మెంట్ యాక్ట్-2013,నిర్భయ చట్టం-2013,పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం-2013, లైంగిక నేరాల నుంచి బాలలకు రక్షణ చట్టం-2012, బాల్య వివాహ నిరోధక చట్టం-2006, ఇలా ఎన్నో చట్టాలు.అయితే ఇవన్నీ ప్రభావవంతంగా పనిచేస్తున్నాయా? రాజ్యాంగం మత విశ్వాసాల ఆధారంగానే స్త్రీలకు పర్సనల్ లా హక్కులు కల్పించింది. పితృస్వామ్యం,మతం,ఆచార వ్యవహారాలు, సంస్కృతి రూపంలో మహిళల పట్ల అమలవుతున్న వివక్షను కాదని స్త్రీలకు సమానత్వ హక్కులను కల్పించలేకపోయింది.వీటన్నిటికీ లోబడే చట్టాల రూపకల్పన జరుగు తోంది.అందుకనే గృహహింస నుండి రక్షణ చట్టం మొదలు నిర్భయా చట్టం దాకా ఎన్ని చట్టాలు చేసినా వివక్షను తొలగించలేక పోతున్నాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాతా శిశు సంక్షేమ పథకాల నుండి బేటీ పడావ్-బేటీ బచావ్ దాకా చట్టాల,పథకాల అమలులో ఎంతవరకు చిత్త శుద్ధి ఉన్నది, ఇవన్నీ మహిళలకు అందుబాటులో ఉన్నాయా? అన్నది కూడా ప్రశ్నార్థకమే.


# నిస్వార్థ సేవకు ప్రతీక

పోలీసు పతాక దినోత్సవం పోలీసుల త్యాగాలను స్మరించుకోవడానికి, వారి సేవలను గౌరవించడానికి ఒక ముఖ్యమైన రోజు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో, నేరాలను నియంత్రించడంలో, ప్రజలను రక్షించడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారు. ఈ క్రమంలో వారు అనేక సార్లు తమ ప్రాణాలను సైతం పణంగా పెడుతుంటారు. పోలీసు పతాక దినోత్సవం వారి ధైర్యసాహసాలకు, నిస్వార్థ సేవకు గుర్తుగా నిలుస్తుంది. నాటి కమ్యూనిస్టుల, రజాకార్ల కార్యకలాపాలకు అనంతర పీపుల్స్ వార్ ఉద్యమానికి కేంద్ర బిందువై, విప్లవాల పురిటి గడ్డగా పేరెన్నిక గని, రైతు కూలీల సంఘాల స్థాపనకు అజ్ఞాత తీవ్రవాద ఉద్యమానికి ఊపిరులూది, పీపుల్స్ వార్ వ్యవస్థాపక భాగస్వామ్య నేత, మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి ముప్పాళ లక్ష్మణ్ రావు అలియాస్ 'గణపతి' జన్మస్థలమైన జగిత్యాల జిల్లాలో గత దాదాపు రెండు దశాబ్దాలుగా 'వార్' కార్యకలాపాలు తెర మరుగైనాయి. పోరాటాల పురిటి గడ్డపై భూమికోసం, భుక్తికోసం, విముక్తి కోసం దున్నే వాడిదే భూమి నినాదంతో ప్రారంభించి, రైతు కూలీ సంఘాల స్థాపన ద్వారా వేళ్ళూనుకుని, 1977లో జగిత్యాల జైత్ర యాత్ర పేరున కాగడాల ప్రదర్శన ద్వారా బల ప్రదర్శన గావించి, పలు సమస్యలపై పోరాటాలను నిర్వహించడం ద్వారా ప్రజల మద్దతును కూడగట్టుకుని, తన నిరాటంక కార్యకలాపాలను విస్తరించుకున్న పీపుల్స్ వార్ కార్యకలాపాలు ఈ ప్రాంతంలో క్రమేపీ పూర్తిగా కను మరుగైనాయి. నిరంతర వ్యూహాలు, ఎత్తుగడలు, ఎత్తుకు పై ఎత్తులతో పీపుల్స్ వార్ పోలీసుల ఆధిపత్య పోరులో 'వార్' ఉద్యమ చరిత్రలో ఏనాడూ లేని విధంగా నాటి సిఎం రాజశేఖర రెడ్డి హయాంలో తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొని జగిత్యాల జిల్లాలో ఉనికిని కోల్పోయింది. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా, సాయుధ పోరాటమే ధ్యేయంగా, రాష్ట్రం లోనే ప్రప్రథమంగా 1985 జూలై 23న సాయుధ కానిస్టేబుల్ కోమల్ రెడ్డిని ధర్మపురి క్షేత్ర నడి బొడ్డున ప్రజల సంచారం మధ్యన కాల్చి చంపి, బీర్పూర్ లో వంగపెల్లి తిరుపతి రావును హతమార్చి, నాటి జగిత్యాల డీఎస్పీ వేణు గోపాల కృష్ణ, సీఐ నర్సింగ్ రావు పోలీసు ఉన్నతాధికారుల రాకను ఊహించి, 1989 సెప్టెంబర్ 13న మందు పాతరలను పేల్చి 18 మంది అమాయకుల మృతికి కారణమై పోలీసులే లక్ష్యంగా, పోలీసు వ్యవస్థకు సవాలు విసిరిన పీపుల్స్ వార్, ఎన్ కౌంటర్లు, అరెస్టులు, లొంగుబాట్లు, అంతర్గత సమస్యలు, సమన్వయ రాహిత్య కారణాలుగా ఈ ప్రాంతం నుండి కాలక్రమేణ నిష్క్రమించింది. ముఖ్యంగా కొంతకాలం పాటు అడ్డూ అదుపూ లేకుండా, ఈ ప్రాంతంలోని పలు మండలాల లోని గ్రామాలపై గట్టి పట్టు కలిగి, పలు హత్యలు, దహనాలు, దగ్గాలు, కరవు దాడులలాంటి అనేక హింసాత్మక సంఘటనలకు పాల్పడి, తమ ఆధిపత్యాన్ని చాటి చెపుతూ, పోలీసులకు పెను సవాలుగా మారిన అరికెల్ల శంకర్ అలియాస్ 'భూపతి' నేతృత్వం లోని మల్యాల దళం 1990 ఆగస్టు 19న మల్లన్నపేట వద్ద జరిగిన భారీ ఎన్ కౌంటర్లో దళ డెప్యూటి కమాండర్ మరాఠా రవి, భూపతి భార్య లక్ష్మి, విలాసాగర్ విజయలక్ష్మి, సూర్యం, భారతక్క, సంధ్య, రాజయ్య



అనే ఆరుగురు దళ సభ్యులను ఏకకాలంలో పోగొట్టు కోవడం ద్వారా వార్ కార్యకలాపాలు కనుమరుగు కాగా, 2000 సెప్టెంబర్ 20న మంథని, ముత్తారం ప్రాంతంలోని దుబ్బలపాడు వద్ద పోలీసుల చేతిలో అరికెల్ల శంకర్ అలియాస్ భూపతి మృతి చెందడంతో మల్యాల దళం శకం ముగిసింది. అనంతర పరిణామాలలో అనూహ్యంగా 2002 జూలై 2వ తేదీన ధర్మపురి మండలంలోని నేరేళ్ల గ్రామ శివారులోని సంకెన బోరు గుట్టపై, కరుడు కట్టిన తీవ్రవాది, పోలీసులకు సింహ స్వప్నంగా మారిన కరీంనగర్ పశ్చిమ డివిజన్ కార్యదర్శి, ఉత్తర తెలంగాణ స్పెషల్ జోన్ కమిటి సభ్యురాలు న్యాలకొండ రజిత అలియాస్ 'పద్మక్క' తో బాటు లక్ష్యాన్ని ఛేదించడంలో గురి తప్పని నేర్పరిగా భావించ బడిన సాగర్, విక్రం, మానసలు పోలీసు కాల్పులలో అసువులు బాయడం వార్ కు అశని పాతమైంది. ఆ తరువాత నాటి జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అనుసరించిన కఠిన వైఖరి మూలంగా, నిత్య నిర్బంధాన్ని ఎదుర్కొంటూ, పీపుల్స్ వార్ జగిత్యాల ఏరియా కమిటీ కార్యదర్శి గిరి రవీందర్ అలియాస్ 'జనార్ధన్' ఎదురు కాల్పుల మృతితో ఈప్రాంతంలో 'వార్' కార్యకలాపాలు అడ్డుకట్ట పడింది. ప్రప్రథమంగా పీపుల్స్ వార్ చేతిలో ధర్మపురి క్షేత్రంలో కాల్చి చంపబడిన సాయుధ కానిస్టే కోమల్ రెడ్డి, బట్టపెల్లి - పోతారం మధ్య పాతరలో ప్రాణాలను కోల్పోయిన పోలీసులు శ్రీనివాస్, ప్రకాశ్, రాజయ్యలతో పాటు ధర్మపురి ప్రాంతంలో వార్ నక్సల్స్ చేతిలో హతమైన జోగినిపెల్లి వసంతరావు, కొండపల్లి జగన్నాథ రావు, పెద్దనవేని రాయమల్లు, రాగయ్య, బసవరాజు అంజయ్య, మహేశ్, ఉమాపతిరావు రామడుగు జనార్ధన్రా రావు, మూల సత్తయ్య, ఫహీం, సుంకసాని జలందర్ రావు, సుద్దాల వెంకటి, పొనగంటి ప్రభాకర్, షేక్ మహబూబ్ అలీ, కొండపెల్లి వాసుదేవరావు, బొడ్డు శంకరయ్య, గొల్లపెల్లి మండలంలో కందుకూరి శంకరయ్య, మూల జగన్, పబ్బనవేని రాజ కటారి సత్యనారాయణరావు, ముదాం ఆది రెడ్డి, మరియు సారంగాపూర్ మండల వాస్తవ్య లైన గంగాధర సుధాకర్ రెడ్డి, నలిమల మల్లయ్య, లెక్కల గంగారెడ్డి, మడిగెల మాధవ రెడ్డి, వేల దేవరావు, అన్నమనేని మనోహర్రావు, కంకణ బాలయ్య, రామడుగు నర్సింగరావు, చంద్రశేఖర్రావు, బాలె చిరంజీవి, సబ్బ నర్సయ్య, నూతుల రాఘవరెడ్డి, పడిగల మాధవరెడ్డి, ఎడమల మాధవరెడ్డి, కల్లెం వెంకటరెడ్డి, ఓల్లాల భూమయ్య తదితరులు తీవ్ర వాదుల చేతుల్లో ఆయువు తీరకమున్నే అస్తమించారు.

# రుతువులు పూర్వాపరాలు



వివిధ కాలాలలో వాతావరణంలో ఏర్పడే మార్పులను బట్టి భారతా వనిలో సంవత్సరమును ఆరు ఋతువులుగా విభజించారు. రెండేసి నెలల చొప్పున వసంతం, గ్రీష్మం, వర్షం, శరత్తు, హేమంతం, శిశిరం అని సంవత్సరకాలాన్ని ఆరు ఋతువులుగా విభజించారు. నిజానికి వేద వ్మాయంలో ప్రాచీనమైన ఋగ్వేదంలో ఆరు ఋతువుల ప్రస్తావన లేదు. ఋగ్వేదంలోని పదవ మండలం లోని పురుష సూక్తంలో ఋతువుల పేర్లు కనిపించే ఈ శ్లోకం చూడండి: "యత్ పురుషేణ హవిషా, దేవా యజ్ఞమతన్వత, వసంతో అస్యాసీద్ ఆజ్యం గ్రీష్మ ఇధ్మః శరద్ హవి" (ఋగ్వేదం10.90.6). పురుషుడే హవిస్సుగా దేవతలు చేసే సమస్త సృష్టి అనే యజ్ఞంలో వసంతం ఆజ్యం అయితే, గ్రీష్మం ఇంధనం, శరత్తు హవి. వసంతం, గ్రీష్మం, శరత్తు ఈ మూడు ఋతువుల పేర్లు తప్ప ఋగ్వేదంలో ఇతర ఋతువుల ప్రస్తావన కనిపించదు. కృష్ణ యజుర్వేదంలో కనిపించే ఈ కింది శ్లోకంలో పంచభూతాలవలే సంవత్సరంలో ఋతువులు కూడా అయిదు అన్న వివరణ కనిపిస్తుంది. "పంచ వా ఋతవః సంవత్సరస్ ఋతుష్వేవ సంవత్సరే ప్రతి తిష్ఠంతి" (యజుర్వేద 7.3.8). కృష్ణ యజుర్వేదానికే సంబంధించిన తైత్తిరీయ బ్రాహ్మణంలో అయిదు ఋతువుల వివరాలతో సంవత్సరాన్ని పక్షితో పోల్చుతూ చేసిన ఈ అందమైన వర్ణన ఉంది: "తస్య తే వసంతః శిరఃబీ గ్రీష్మో దక్షిణః పక్షః ? వర్షాః పుచ్ఛంబీ శరద్ ఉత్తరః పక్షఃబీ హేమంతో మధ్యం"? (తై. బ్రా. 3.10.4.1). సంవత్సర మనే పక్షికి వసంతం శిరస్సు అయితే, గ్రీష్మం కుడి రెక్కబీ వర్షం తోకబీ శరత్తు ఎడమ రెక్కబీ హేమంతం మధ్యభాగం. అంటే, ఋగ్వేదలోని మూడు ఋతువులకు వర్ష ఋతువు, హేమంత ఋతువు ఈ కాలానికి జత చేయ బడ్డాయి. ఆరు ఋతువుల ప్రస్తావన మనకు తెలిసినంత వరకూ తైత్తిరీయ సంహితంలో (తైత్తిరీయ సంహితం, తైత్తిరీయ బ్రాహ్మణం తరువాతి కాలంలో వెలువడింది) మొదటి సారి కనిపిస్తుంది. "మధుశ్చ మాధవశ్చ వాసంతికా వృతూ శుక్రశ్చ శుచిశ్చ గ్రైష్మా వృతూ నభశ్చ నభస్యశ్చ వార్షికా వృతూ ఇషశ్చోర్జశ్చ శారదా వృతూ సహశ్చ సహస్యశ్చ హైమంతికా వృతూ తపశ్చ తపస్యశ్చ శైశిరా వృతూ" (తైత్తిరీయ సంహత 4-4-11). మధు మాధవ మాసాలు వసంత ఋతువు. శుక్రము శుచి మాసాలు గ్రీష్మర్తువు. నభము, నభస్యము, వర్షర్తువు, ఇషము, ఊర్జము శరదృతువు. సహము, సహస్యము హైమంతిక ఋతువు. తపము, తపస్యము శైశిర ఋతువు. మనం ఇప్పుడు చెప్పుకొనే చైత్రం, వైశాఖం అన్న 12 మాసాల పేర్లు అప్పటికింకా ప్రాచుర్యంలోకి రాలేదు. వాటికి మారుగా, మధు, మాధవ, శుక్ర, శుచి, ఇషము, ఊర్జ, సహ, సహస్య, తప, తపస్య అన్న పేర్లు ఇక్కడ కనిపిస్తాయి. అయితే ఇప్పుడు వాడే చైత్రం, వైశాఖం అన్న పేర్లు నక్షత్రాలకు సంబంధించినవి. నక్షత్రాల ఆధారంగా చంద్రుని గమనాన్ని పరిశీలిస్తే చంద్రుడు ఒక నక్షత్ర కూటమి నుండి బయలు దేరి మళ్ళీ అదే నక్షత్ర కూటమిని చేరుకోవ డానికి దాదాపు 27రోజులు పడుతుందని తెలుస్తుంది. దీన్ని నాక్షత్రిక మాసం అంటారు. ఈ 27 రోజుల్లో చంద్రుడు దాటే ఒక్కొక్క నక్షత్ర కూటమికి ఒక్కో పేరు చొప్పున అశ్వని, భరణి మొదలైన 27 నక్షత్రాల పేర్లు ఏర్పాటు చేసారు. ఆపైన, ప్రతి మాసంలో నిండు పున్నమ నాడు చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటాడో ఆ నక్షత్రపు వృద్ధి రూపమే ఆ మాసానికి పేరుగా ఇవ్వడం మొదలు పెట్టారు. ఆ రకంగా చిత్త నక్షత్రంలో పౌర్ణమి వస్తే ఆ మాసం చైత్ర మాసంగా, అలాగే, విశాఖ నక్షత్రంలో పౌర్ణమి వస్తే వైశాఖంగా పిలువ బడింది. ఇదే విధంగా సూర్యునికి సంబంధించిన సంవత్సర కాలాన్ని 27 భాగాలుగా విభజన చేసి వాటిని కార్తెలు అని అన్నారు. ఒక్కో నక్షత్ర కూటమిలో సూర్యుడు దాదాపు 2 వారాల పాటు ఉంటాడు కాబట్టి ఒక్కో కార్తె సుమారుగా 13 రోజులు ఉంటుంది. అశ్వని కార్తె మొదలు రేవతీ కార్తె వరకూ సాగే ఈ కార్తెల విభజన వ్యవసాయ దారులకు చాలా ఉపయోగకరం. భారత దేశంలో ఆచరణలో ఉన్నవి ఆరు ఋతువులు. వసంత ఋతువు: చైత్రం, వైశాఖం సుమారు 20-30 డిగ్రీల ఉష్ణోగ్రతబీ చెట్లు చిగురించి పూవులు పూ స్తాయి. వివాహాల కాలం ,ఉగాది, శ్రీరామ నవమి, వైశాఖి, హనుమజ్జయంతిబీ గ్రీష్మ ఋతువు: జ్యేష్టం, ఆషాఢం బాగా వేడిగా ఉండి 40 డిగ్రీల ఉష్ణోగ్రత, ఎండలు మెండుగా ఉంటాయి. వట పూర్ణిమ, రథాయాత్ర, గురు పూర్ణిమబీ వర్ష ఋతువు: శ్రావణం, భాద్రపదం చాలా వేడిగా ఉండి అత్యధిక తేమ కలిగి భారీ వర్షాలు కురుస్తాయి. రక్షా బంధన్, శ్రీకృష్ణ జన్మాష్టమి,వినాయక చవితి, ???. శరదృతువు: ఆశ్వయుజం, కార్తీకం. తక్కువ ఉష్ణోగ్రత, దసరా నవరాత్రి, విజయ దశమి, దీపావళి, శరద్ పూర్ణిమ బిహు, కార్తీక పౌర్ణమిబీ హేమంత ఋతువు: మార్గశిరం, పుష్యం. చాలా తక్కువ ఉష్ణోగ్రతలు (20-25) మంచు కురిసి, చల్లగా నుండు కాలము. పంటలు కోతల కాలం. భోగి, సంక్రాంతి, కనుమబీ శిశిర ఋతువు: మాఘం, ఫాల్గుణం, బాగా చల్లని ఉష్ణోగ్రతలు, 10 డిగ్రీల కంటె తక్కువ, ఆకురాల్చు కాలం, ఉగాది, వసంత పంచమి, రథసప్తమి/మకర సంక్రాంతి, శివరాత్రి, హోళీ... భారతీయ పురాణాలలో, శరదృతువు సరస్వతి దేవతకి ఇష్టపడే కాలంగా పరిగణించ బడుతుంది, దీనిని "శరదృతువు దేవత" (శారద) అని కూడా పిలుస్తారు. అలంకార శాస్త్రం నిర్దేశించిన అష్టాదశ వర్ణనల్లో ఋతు వర్ణన ప్రధానమైనది కాబట్టి మన తెలుగు కావ్యాలలో కూడా సాంప్రదాయికంగా ఈ ఆరు ఋతువుల వర్ణనే కనిపిస్తుంది.

# త్వరగా అర్హులను తేల్చకుంటే భూపోరాటానికి సిద్ధం

**-సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ**




**బద్వేల్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** ఈనెల 10వ తేదీ లోపు అర్హులకు ఇంటి స్థలాలు పంపిణీ చేయకపోతే 14 తర్వాత ఎంపిక చేసిన ప్రభుత్వ భూములలో అర్హులైన పేదలకు భూ పోరాటం నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు సంగటి చంద్రశేఖర్, చంద్రమోహన్ రాజులు తెలిపారు. ఈరోజు స్థానిక పార్టీ కార్యాలయం నందు జకరయ్య గారి అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా బద్వేల్ పట్టణం మరియు నియోజకవర్గ ప్రజలు గత ప్రభుత్వం కొండతిప్పలమీద తమకు కేటాయించిన ఇండ్ల స్థలాలను తిరస్కరిస్తూ వందలాదిమంది తమ పట్టాలను ప్రభుత్వానికి ఆయా సచివాలయాలలో సరెండర్ చేశారని అలాగే బతుకుతెరువు నిమిత్తం ఉపాధి కోసం బద్వేల్ నియోజకవర్గం చుట్టుపక్కల ఉన్న ప్రకాశం నెల్లూరు జిల్లాల నుండి వలస వచ్చిన వేలాదిమంది కార్మికులు కనీసం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అయినా న్యాయం జరుగుతుందని ఆశించారని, కానీ నేడు ప్రభుత్వం తీసుకున్న నూతన చట్టాల కారణంగా రేషన్ కార్డుల విభజన జరగని కారణంగా వారంతా కూడా ప్రభుత్వ పథకాలకు దూరమవ్వాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు విభజన చేయకుండా పథకాలకు ఎలా అర్హులను గుర్తిస్తారని ఈ రకంగా చేయడం నిజమైన పేదలను ప్రభుత్వ పథకాలకు దూరం చేయడం వారి యొక్క బాధ్యత నుండి మీరు వైదొలగడంలో మీ కుట్రలో భాగం కాదా? ఇది మీ చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకోవడంలో భాగం కాదా సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. నీకు పేదల పట్ల మీరు పదే పదే వల్లించే ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే పదాల పట్ల నిజంగా విశ్వాసం ఉంటే తక్షణమే రేషన్ కార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేసిన తర్వాతనే లబ్ధిదారులను ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వం నుండి నేటి వరకు అనేక పర్యాయాలు రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరిగి అనేకమంది చెప్పిన మాటలను నమ్మి మోసపోయిన లబ్ధిదారులకు ఈనెల 10వ తేదీ లోపు ఇంటి స్థలాలు కేటాయించకపోతే 14వ తేదీ తర్వాత ఏ నిమిషంలో నైనా బద్వేల్ మండలం గుంతపల్లి రెవెన్యూ గ్రామ పొలం సర్వేనెంబర్ 948/2,4 మరియు గోపవరం మండలం సెంచరీ ఫ్యాక్టరీ పక్కనే ఉన్న సర్వేనెంబర్ 1557 నందు పెద్ద ఎత్తున అర్హులతో కూడిన పేదలతో భూ పోరాటం నిర్వహించి ఎర్రజెండాలు పాతి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి పేదవానికి మూడు సెంట్ల ఇంటి స్థలం చొప్పున పంచుతామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి గత సంవత్సర కాలంగా రేషన్ కార్డు ఆధార్ కార్డులు వెరిఫై చేస్తామని తాత్సారం చేస్తూ పేదలను మభ్యపెట్టి వారు దళారుల చేతుల్లో మోసపోవడానికి ప్రధాన కారణం అవుతున్నారని అంటే మీ ఉద్దేశంలో పేదలు మోసపోవడమే మీకు ముఖ్యమా? వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులుగా మీపై లేదా? ఎవడు ఏమన్నా చేయని మా సీట్లు మాకు పదిలం మాకు ఆదాయమే ముఖ్యం అనే రీతిలో ఉన్నారా? రెవెన్యూ అధికారులు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని వారు హితువు పలికారు. లేనిపక్షంలో ఇలాగే ప్రవర్తిస్తే ప్రజలు, ప్రజా శ్రేయస్కురులు, అభ్యుదయవాదులు, ఆలోచన కలిగిన వారు కూడా తమను గౌరవించాలని అనుకోరని ఇప్పటికైనా తమ పద్ధతులు మార్చుకొని భూ కబ్జాదారుల పట్ల తమ విధానం ఏంటో రెవెన్యూ అధికారులు తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జకరయ్య. నియోజకవర్గ నాయకులు రామరాజు, కే బాబు పట్టణ నాయకులు విజయ రావు, చంద్రపాల్, నారాయణ, ప్రసాద్, జయరామరాజు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం






**(ప్రజాజ్యోతి), తిరుపతి జిల్లా ప్రతినిధి /ఒంటిమిట్ట** ఒంటిమిట్ట ఏకశిలానగరంలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్న విషయం విదితమే. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అర్చన నిర్వహించారు. ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీగరుత్మంతుని సన్నిధి, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను ఉదయం 11.30 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :
తేదీ 06-04-2025
ఉదయం %-% ధ్వజారోహణం (ఉదయం 9.30 నుండి 10.15 గంటల వరకు వృషభ లగ్నం)
రాత్రి %-% శేష వాహనం 07-04-2025
ఉదయం %-% వేణుగానాలంకారము
రాత్రి %-% హంస వాహనం 08-04-2025
ఉదయం %-% వటపత్రశాయి అలంకారము
రాత్రి %-% సింహ వాహనం 09-04-2025
ఉదయం %-% నవనీత కృష్ణాలంకారము
రాత్రి %-% హనుమంత వాహనం 10-04-2025
ఉదయం %-% మోహినీ అలంకారము
రాత్రి %-% గరుడసేవ 11-04-2025
ఉదయం %-% శివధనుర్భాణ అలంకరణ
రాత్రి %-% కళ్యాణోత్సవము/ గజవాహనము
12-04-2025
ఉదయం %-% రథోత్సవం
13-04-2025
ఉదయం %-% కాళీయమర్ధనాలంకారము
రాత్రి %-% అశ్వవాహనం 14-04-2025
ఉదయం %-% చక్రస్నానం
రాత్రి %-% ధ్వజావరోహణం.

ఏప్రిల్ 15వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం నిర్వహించనున్నారు.

## ఆటో కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలి

ఏఐటీయూసీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్




**బద్వేల్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీస్ లో కార్మికులతో సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ వాహన కార్మికులకు పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. భారీగా జరిమానాలు పెంచే జీవో నెంబర్ 21%డ%31 రద్దు చేయాలని, డ్రైవర్లకు వాహన మిత్ర వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. కావున ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21%డ%31 రద్దు చేసి, డీజిల్ పెట్రోల్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తగ్గిస్తామని, బ్యాడ్జి ఉన్న ట్రక్కు డ్రైవర్ కి రూ.15000/- వాహన మిత్ర ఇస్తామని, డ్రైవర్లకు వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ అమలు చేస్తామని ఎన్నికలలో సీఎం గారు ఇచ్చిన హామీలను అమలుచేసి ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ వాహన డ్రైవర్లకు బ్రతుకు రక్షణ కల్పించాలని వారు కోరారు. బడా ఫైవేట్ ఫైనాన్సర్స్ వేదిస్తున్న అధిక వడ్డీలు వేధింపులను ఆపాలని, ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు పెంచిన థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రూ.2000/- రూపాయలకు తగ్గించాలని వారు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచిన డీజిల్ పెట్రోల్ వంటగ్యాసు, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, టోల్ గేట్లు ఫీజులు, విద్యుత్ చార్జీలుతో రోజంతా ఆటో నడిపినా పూట గడవడం కష్టంగా ఉందన్నారు. ఆదాయం లేని డ్రైవర్లు పిల్లలకు విద్య, వైద్యమునకు అప్పులు చేస్తున్నారన్నారు.ఆటో %డ% మోటారు వాహనాలపై పెండింగ్లో ఉన్న ఆర్.టి.ఓ. పోలీస్ ఈ-చలానా రద్దు చేయాలన్నారు.జిల్లా ఆర్%డ%బి రోడ్లులో టోల్ గేట్లు పెట్టే ప్రతిపాదన విరమించాలన్నారు.నగరంలో ఓలా, ఉబర్, రాపిడ్ వాహనాలకు ఇచ్చిన అనుమతులు ఆపాలన్నారు. కేంద్రప్రభుత్వం విడుదల చేసిన 894 గెజిట్ నోటిఫికేషన్ 2023 సి.ఆర్.పి.సి. 106(1)(2) నూతన మోటారు యాక్టు చట్టాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు మునయ్య. యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర. సురేష్.పెంచలయ్య.నరసింహా తదితర కార్మికులు పాల్గొన్నారు,

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంక్ సిబ్బంది సేవలు అభినందనీయం

మునిసిపల్ కమీషనర్: నరసింహారెడ్డి




**బద్వేల్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణం మైదుకూరు రోడ్ లోని పురపాలక సంఘానికి చెందిన పెట్రోల్ బంక్ సిబ్బంది ఉత్తమ సేవలందించి వ్యాపార అభివృద్ధి లో ముందుకు పోతున్నందుకు కమీషనర్ నరసింహారెడ్డి పెట్రోల్ బంక్ సిబ్బందిని శాలువాతో సత్కరించడం జరిగింది. అలాగే పురపాలక సంఘానికి చెందిన పెట్రోల్ బంక్ పై నమ్మకంతో వ్యాపార అభివృద్ధికి సహకరించిన వినియోగదారులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది వినియోగదారులు పెరిగేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.

## వాగు ఆక్రమణలో ఉన్న ముళ్ల కంచను తొలగించిన రెవెన్యూ అధికారులు





**బద్వేల్ ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం లోని కాసినాయన మండలం గొంటువారిపల్లె గ్రామంలో ప్రభుత్వ వాగును ఆక్రమించి చుట్టూ ముళ్ల కంచ వేసుకున్నారు.ఇదివరకే ఆర్డీవో దృష్టికి గ్రామస్తులు అనేకసార్లు తీసుకెళ్లడంతో మూడు రోజుల క్రితం స్పందించి కాసినాయన తహశీల్దారుకు ఆదేశాలు జారీ చేశారు.ఎంఆర్వో వెంటనే వాగు ఆక్రమనను పరిశీలించి చుట్టూ ఎర్ర జెండాలతో హద్దులు నిర్ణయించి హెచ్చరిక బోర్డులను బాతి వాగును స్వాధీనం చేసుకున్నారు. అయితే సోమవారం కొందరు దుండగులు హెచ్చరిక బోర్డును తొలగించారు.ఈ విషయం బద్వేల్ %=ణూ% చంద్రమోహన్ దృష్టికి వెళ్లడంతో ...వాగు ఆక్రమణ లో ఉన్న ముళ్ల కంచను వెంటనే తొలగించాలని,హెచ్చరిక బోర్డును తొలగించిన వారిని వెంటనే గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కాసినాయన తహసీల్దారు వెంకటసుబ్బయ్య వెంటనే స్పందించి హెచ్చరిక బోర్డులను తొలగించిన ప్రదేశమును పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ అధ్యర్యములో మంగళవారం రెవెన్యూ సిబ్బంది ముళ్ల కంచను తొలగించారు.కంచను తొలగించడంతో స్థానికులు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా అధికారులు ఆక్రమణలో వున్న చుట్టూ వున్న ముళ్ల కంచను కూడా తొలగించి చుట్టూ ఫిన్సింగ్ గుంత తీసి మరల ఆక్రమణకు గురి కాకుండా వాగును కాపాడాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యకమములో విఆర్వో నాయబ్ రసూల్,సర్వేయర్ నవదీప్,వి ఆర్ ఏ మహేష్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 06న శ్రీవారి ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం

- ఏప్రిల్ 07న శ్రీరామపట్టాభిషేకం

**ఏప్రిల్ 1,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 06వ తేదీన శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి.ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 9 నుండి 11 గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీ సీతా లక్ష్మణ సమేత హనుమంతుల వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అర్చకులు రంగనాయక మండపంలో, వేదమంత్రోచ్ఛరణల నడుమ అభిషేకం చేస్తారు. కాగా సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు హనుమంత వాహనసేవ జరగనుంది. ఆ తరువాత రాత్రి 9 నుండి 10 గంటల నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహించనున్నారు. అదేవిధంగా, ఏప్రిల్ 07న శ్రీ రామ పట్టాభిషేకాన్ని పురస్కరించుకుని, రాత్రి 8 నుండి 9 గంటల నడుమ బంగారువాకిలి చెంత ఆలయ అర్చకులు శ్రీరామ పట్టాభిషేక ఆస్థానాన్ని నిర్వహించనున్నారు.

## ఆప్కాస్ రద్దు -ప్రైవేట్ ఏజెన్సీలు వద్దు ఉద్యోగాలు పర్మనెంట్ చేయాలని, మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ధర్నా




గుంతకల్లు ఏప్రిల్1 (ప్రజా జ్యోతి):ఆప్కాస్ రద్దు - ప్రైవేట్ ఏజెన్సీలు వద్దు - ఉద్యోగాలు పర్మనెంట్ చేయాలనిబకాయిలు ఉన్న సరెండర్ లీవు ఇవ్వాలని మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు నాయకులు ధర్నా నిర్వహించారు. జగదీష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ యూనియన్ నాయకులు కే. నరసయ్య, సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ఆప్కాస్ రద్దు - ప్రైవేట్ ఏజెన్సీలు వద్దు - ఉద్యోగాలు పర్మనెంట్ చేయాలి డిమాండ్ సాధనకై మున్సిపల్ కార్మికుల దశలవారీ ఉద్యమం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తూ, మున్సిపల్ కమిషనర్ కార్మికులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు.ప్రవర్తన వెంటనే మార్చుకోవాలని, సమస్యలు కావాలని పెండింగ్లో పెడుతున్నారు, పెండింగ్లో బిల్లుని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా కార్మికు లకు పరకలు,పనిముట్లు, తోపుడుబండ్లు,సబ్బు,బట్టలు ఇవ్వాలని పల్లుసార్లు కమిషనర్ కి విన్నవించుకున్న నిరసన తెలియజేసిన కమిషనర్ నిర్లక్ష్యంగా వహిస్తున్నారని,అడగకపో యినా ఇవ్వవలసిన పనిముట్లను మూడు సంవత్సరాలు ఈకపోవడం సిగ్గుచేటని తెలియజేశారు. సరెండు లీవులు,ఇంక్రిమెం ట్లు, హరియర్స్ బిల్లులు ఏవైతే పెండింగ్లో ఉన్నాయో వెంటనే పూర్తి చేయాలని, పట్టణ విస్తరణ అనుగుణంగా కార్మికుల సంఖ్య 150 మంది పైగా పెంచాలని,60 సంవత్స రాల దాటిన కార్మికులకు, లేదంటే మరణించిన కార్మికులకు వారి కుటుంబం లో ఒకరిని ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించ లేకపోతే రాబోవు రోజుల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్మికులు రంగనాయ కులు, ఎర్రమ్మ, కృష్ణ, దాసు, సామెల్ హనుమంతు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆప్కాస్ సంస్థను రద్దు చేస్తే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి. సిఐటియు






**బద్వేల్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలో మంగళవారం నాడు పొరుగు సేవల కార్మికుల కోసం గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ సంస్థను రద్దు చేయాలని ఫిబ్రవరి 6వ తేదీ నాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాల ని, ఆప్కాస్ సంస్థను రద్దు చేస్తే ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని తదితర సమస్యల పరిష్కారానికై బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్లి రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఏవో గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కాలువ నాగేంద్రబాబు మాట్లాడు తూ 2025 ఫిబ్రవరి 6వ తేదీ నాడు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆప్కాస్ సంస్థను రద్దు పరచి ఆ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలను ప్రవేశపెడతామని నిర్ణయించడంతో ఆప్కాస్ లో ఉన్న పొరుగు సేవల కార్మికులందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొన్నదని, ఆప్కాస్ ను రద్దు చేస్తే తిరిగి దళారీ వ్యవస్థ రంగంలోకి వస్తుందని,ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఏర్పడుతుందని, పొరుగు సేవల కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఆప్కాస్ ఏర్పాటు కాకముందు మున్సిపాలిటీ రంగంలో ప్రతి సెక్షన్ కి దళారీ వ్యవస్థ కొనసాగేదని, జీత భత్యాల చెల్లింపు దళారీల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండేదని, ప్రతి నెల జీతాలు చెల్లించేవారు కాదని,ఐదు నుండి ఆరు నెలలు జీతాలు బకాయిలు పెట్టేవారని,జీతాలలో కూడా పెద్ద ఎత్తున కోతలు విధించి కార్మికులను దగా చేసేవారని, కార్మికుల బ్యాంకు పాస్ పుస్తకాలు కూడా ప్రైవేట్ ఏజెన్సీ నిర్వాహకుల దగ్గరే పెట్టుకుని కార్మికులను వేధించేవారని, ఆప్కాస్ వ్యవస్థ ఏర్పాటు వల్ల వీటన్నిటికీ చెల్లు చీటీ జరిగిందని, గత వైసిపి ప్రభుత్వం దళారీ వ్యవస్థను రద్దుచేసి, దళారీ వ్యవస్థ స్థానంలో ప్రభుత్వమే మధ్యవర్తి పాత్ర పోషించే ఆప్కాస్ వ్యవస్థను తెచ్చిపెట్టిందన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుచేసి ఒప్పంద కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తుందని కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని,కానీ ఫిబ్రవరి ఆరో తేదీ నాడు జరిగిన మంత్రివర్గ సమావేశం అందుకు భరోసా ఇవ్వకపోగా ఆప్కాస్ సంస్థను రద్దుచేసి తిరిగి దళారీ వ్యవస్థను తెచ్చిపెడుతుందనే ప్రచారం జరగటం తీవ్ర విచారకరమని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి -సమాన వేతనం,శాశ్వత స్వభావం కలిగిన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని అలా కాకుండా ముందుగా వ్యవహరిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి అవసరమైతే రాష్ట్రవ్యాప్త సమ్మెను కూడా నిర్వహించేందుకు వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిన్ని, మస్తాన్ షరీఫ్, యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు గంట శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, కార్యదర్శులు సత్యరాజు, ప్రవీణ్ కుమార్, కోశాధికారి కాలువ శివకుమార్, డివైఎఫ్ఐ నాయకులు ఓబుల్ రెడ్డి, యువరాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ

**ఏప్రిల్ 1,( ప్రజా జ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా పెద్ద ఎత్తున పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దనే క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేసి పేద వారికి అండగా నిలుస్తోందని, ఈ ఏప్రిల్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను 2,62,841 మంది ఫించన్ దారులకు సుమారు 111.82 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నారాయణవనం లో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని డి ఆర్డిఏ పిడి శోభన్ బాబుతో కలిసి తనిఖీ చేశారు. అలాగే పలువురు లబ్ధిదారులకు పెన్షన్లను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి అధికారి కోన శశిధర్ వీడియో కాల్ ద్వారా సంబంధిత ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల లబ్ధిదారులతో వారు ఫించన్ లబ్ధిదారులతో ఆప్యాయంగా



మాట్లాడి పెన్షన్లను సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీసి, సదరు పెన్షన్ వారి కుటుంబానికి ఆసరాగా ఉందా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే వారి ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఫించన్ తమకు ఎంతగానో ఆసరాగా ఉందని జిల్లా ఇంచార్జి ప్రత్యేక అధికారికి, కలెక్టర్ కు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. ముఖ్యమంత్రి పెంచి ఇచ్చిన పెన్షన్లు వారి జీవనానికి ఆసరాగా ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పలువురు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేఖర్, తాసిల్దారు జయరాములు, సచివాలయం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉత్కల దివసోత్సవం

# ఆకట్టుకున్న భరత్ శర్మ అష్టావధానం

**ఏప్రిల్ 1,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలో ఉత్కల పరిషత్, తెలుగు విభాగం, వేమ భూపాల కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో కల్చరల్ ఇంటిగ్రేషన్, ప్రమోషన్, పరస్పర సంస్కృతి అధ్యయనంలో భాగంగా ఈరోజు ఉత్కల దివస మహోత్సవాన్ని అత్యద్భుతంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిపార్ట్మెంట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ సంపూర్ణానంద మహాపాత్ర విచ్చేసి విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తితో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యతిథి సంపూర్ణానంద మహాపాత్ర మాట్లాడుతూ తెలుగు రాష్ట్రంలో ఉన్నటువంటి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఉత్కల మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని హర్షం వ్యక్తం చేశారు ఇక్కడ ఉన్నటువంటి విద్యార్థులు ప్రత్యేకంచి ఒరిస్సా రాష్ట్రం నుంచి చాలా ఎక్కువగా అధ్యయనం చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకించి భారతీయ సంస్కృతి ఇంటిగ్రేషన్, పరస్పర అధ్యయనాది విషయంలో విశ్వవిద్యాలయం చేస్తున్న కృషి కొనియాడతగినదని అన్నారు. అనంతరం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ జాతీయ సంస్కృత విద్యాలయంలో సంస్కృత భాషతో పాటు అన్ని భాషల సంస్కృతులను, అన్ని భాషల సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేస్తూ వారు భారతీయ సంస్కృతి సంరక్షణలో భాగమయ్యేలా చూస్తున్నామని తెలియజేశారు. అందులో భాగంగానే ఈరోజు ఇక్కడ ఉత్కల దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా విశ్వవిద్యాలయం విద్యార్థి ఉప్పలదడియం భరత్ శర్మ అష్టావధాన ప్రక్రియ ద్వారా అందరిని ఆకట్టుకోవడం జరిగిందని ఈయన మన విద్యార్థి అవడం ఎంతో గర్వకారణంగా ఉందని అని కితాబిచ్చారు. ఈ విధంగా విద్యార్థులు వారి ప్రతిభను అన్ని కోణాలలో మెరుగుపరుచుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అనంతరం అకాడమిక్ డీన్ ప్రొ. రజనీకాంత్ శుక్ల మాట్లాడుతూ విద్యాలయంలో అన్ని రకాల ఉత్సవాలు నిర్వహిస్తూ విద్యార్థులందరికీ భారతీయ సంస్కృతిని చక్కగా తెలియజేస్తూ ముందుకు వెళ్తున్నామని



సూచించారు. అనంతరం గౌరవ అతిథి ప్రొ.జి.శంకర్ నారాయణ ఉత్కల పరిషత్ అడ్వైజర్ మాట్లాడుతూ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఉత్కల పరిషత్తు స్థాపించి 25 సంవత్సరాల పైగా అయిందని గత సంవత్సరమే స్వర్ణజయంతి స్థూపాన్ని కూడా ఇక్కడ స్థాపించడం జరిగిందని అన్నారు. విశ్వవిద్యాలయంలో జగన్నాథ కల్చర్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసి తద్వారా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. తరువాత విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ .కె.వెంకటనారాయణ రావు ఉత్కల దివస మహోత్సవ శు భాకాంక్షలు అందరికి తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ అన్ని అన్ని భాషల సంస్కృతులను వాటి గొప్పతనాన్ని తెలుసుకోవాలని సూచించారు.

### ఆకట్టుకున్న ఉప్పలదడియం భరత్ శర్మ అష్టావధాన కార్యక్రమం

ఉదయం ఉగాది వేడుకల్లో భాగంగా కులపతి ఆచార్య జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి అధ్యక్షతన జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఐటెప్ విద్యార్థి, శతావధాని , ప్రవచన కర్త ఉప్పలధడియం భరత్ శర్మ అష్టావధానం నిర్వహించారు. ఈ అష్టావధాన కార్యక్రమానికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ పూర్వపు ప్రాచార్యులు గార్లపాటి దామోదర్ నాయుడు సంచాలకత్వం వహించగా, పృచ్ఛకులుగా నిషిద్ధాక్షరికి సాహిత్య విభాగపు ఆచార్యులు డా. సి హెచ్ నాగరాజు, సమస్యాపూర్తికి అనువాద విభాగపు ఆచార్యులు డా.ఎం.జి. నందన్ రావు, వర్ణన పృచ్ఛకులుగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డీన్ ఆచార్య గోలి వేంకట సుబ్రహ్మణ్య శర్మ, న్యస్తాక్షరికి ఎడ్యుకేషన్ విభాగపు ఆచార్యులు డా.ఎస్.ఎల్ సీతారామశర్మ, ఆశువు విషయానికి తెలుగు విభాగ అధ్యక్షులు ఆచార్య నల్లన్న, దత్తపదికి సాహిత్య విభాగపు ఆచార్యులు చక్రవర్తి రంగనాథన్ , చందోభాషణ అంశానికి కళారత్న, శతావధాని ఆముదాల మురళి, అప్రస్తుత ప్రసంగానికి తెలుగు విభాగ ఆచార్యులు డా.గంగిశెట్టి లక్ష్మీనారాయణ వ్యవహరించారు. ఈ కార్యక్రమ సంధానకర్తగా ఎడ్యుకేషన్ విభాగం అధ్యాపకురాలు డా.ఎస్.వైష్ణవి వ్యవహరించగా కోఆర్డినేటర్గా ఒడిస్సా చైర్ డైరెక్టర్ డా.జ్ఞాన రంజన పండా, డా.పరమిత పండ, డా. కె.లీనాచంద్ర వ్యవహరించి కార్యక్రమనంతటిని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొని అష్టావధాన ప్రక్రియను ఇతర కార్యక్రమాలను వీక్షించి, జయప్రదం చేసారు.

## మోదుగులమ్మ ఉత్సవంలో ఎటువంటి అపశృతి జరగలేదు కమిటీ చైర్మన్ నామన పరమేశ్వరావు



**తూర్పుగోదావరిజిల్లా, తాళ్లపూడి మండలం, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్ళపూడి మండలం తాళ్లపూడి గ్రామదేవత మోదుగులమ్మ తల్లి గుడి వద్ద సిరి బొమ్మ విషయంలో అపశృతి జరిగినట్లు, అలాగే ఆ ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొన్నట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నానని మోదుగులమ్మ గుడి ఆలయ కమిటీ చైర్మన్ నామన పరమేశ్వర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరి మధ్య జరిగిన కొట్లాటను ఆలయాలపై రుద్దటం చేతకానితనమని అన్నారు. సిరి బొమ్మ విషయంలో ఎటువంటి అపశృతి గాని అవాంఛనీయ సంఘటన గానీ జరగలేదని వేలాది మంది భక్తులు వచ్చి ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకుని అత్యంత అద్భుతంగా జరిగిన ఈ ఉత్సవాలలో అమ్మవారిని వీక్షించారని అన్నారు

## స్వయం ఉపాధి సోపాన దరఖాస్తుదారులకు నేడే ఇంటర్వ్యూలు



**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం, ఏప్రిల్1, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండల లో ప్రభుత్వం ద్వారా లభించే స్వయం ఉపాధి సోపానం రుణాలకు ఏప్రిల్ 2వ తేది బుధవారం నుంచి దరఖాస్తుదారుల హాజరును బట్టి ఒకటి లేదా రెండు రోజులు ఇంటర్వ్యూలు జరుగును అని ఎంపీడీవో టి.బి.వి రమణ విలేకర్ల సమావేశం లో తెలిపారు ఒకటో తేదీ బుధవారం10గంటల నుంచి ఇంటర్వ్యూలు జరుగుతాయని వివిధ కార్పొరేషన్ లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులందరూ మండల పరిషత్ కార్యాలయానికి ఉదయం నుండి హాజరుకావాలని ఎంపీడీవో రమణ తెలిపారు మండలం లో అన్ని గ్రామాల నుంచి కలిపి మొత్తం 651 దరఖాస్తులు వచ్చినట్లు అయితే ఓసి ,బీసీ మరియు ఈబిసి ఉప కులాల కు సంబంధించి 68రుణాలు మంజూరు కాబడినవని ఈ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా మొదలగు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు కాబడతాయని ఎంపీడీవో రమణ తెలిపారు

## శ్రీ లక్ష్మినారాయణ స్వామి ఆలయంలో పోతురాజు సుబ్బన్న, భగీరథ కుమారస్వామి చేతుల మీదుగా అన్నదానం



**గుంతకల్లు ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని కసాపురం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి నిత్య అన్నదాన ఆశ్రమం నందు మంగళవారం కొండపల్లి గ్రామం గుత్తి మండలం చెందిన పోతరాజు సుబ్బన్న కుమారులు భగీరథ కుమారస్వామి వారి చేతుల మీదుగా నిత్యాన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది.భగీరథ మాట్లాడుతూ గొప్ప జీవితమంటే అన్ని ఉండడం కాదు అన్ని చెప్పుకోగలిగే మనిషి ఉండడం గొప్ప అన్ని బాగా ఉన్నప్పుడు మనిషి తోడు ఎందుకు బాగా లేనప్పుడే కదా ప్రేమగా మాట్లాడే నాలుగు మాటలు బ్రతక మీద ఆశ కలిగిస్తుంది. ఏదైనా సాధించాలి అని పట్టుదల పెరుగుతుంది అందుకే అన్నను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నా ప్రతి సంవత్సరం ఇక్కడ అన్నదానం చేయించడం వలన మాకు మంచి జరుగుతుంది.శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆశీస్సులు మేము పొందుతు న్నామన్నారు.ఈ కార్యక్రమం లో మల్లికార్జున స్వామి శివరత్న మురళి నారాయప్ప శశికళ గోవిందమ్మ వెంకటేష్ తదితర అన్నదాన సేవకులు పాల్గొన్నారు.

## ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదు ఎస్సై టి.రామకృష్ణ



**తూర్పుగోదావరిజిల్లా, తాళ్లపూడి మండలం ఏప్రిల్1, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాళ్లపూడి గ్రామదేవత మోదుగులమ్మ తల్లి గుడి వద్ద సిరి బొమ్మ విషయంలో అపశృతి జరిగినట్లు, అలాగే ఆ ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొన్నట్లు కొంతమంది లేనిపోని పుకారాలను సృష్టించి ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని తాళ్లపూడి ఎస్ఐ. టి. రామకృష్ణ వాటిని కొట్టి పారేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరి బొమ్మ ఉత్సవాలలో ఎటువంటి అపశృతి గాని అవాంఛనీయ సంఘటనలు జరగలేదని అడుగడుగునా పోలీసు శాఖ పర్యవేక్షణలో ప్రశాంత వాతావరణంలో భక్తులు ,ప్రజలు భద్రతే ప్రామాణికంగా పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘటనలో కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలను రెచ్చగొట్టే పుకార్లను నమ్మవద్దని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## నేషనల్ వెల్డర్స్ డే సందర్భంగా మజ్జిగ పంపిణీ.



పోడూరు /ఆచంట ఏప్రిల్ 1 ,ప్రజాజ్యోతి న్యూస్. కార్బన్ ఆర్క్ వెల్డింగ్ రూపకర్త నికోలామ్ బెన్ రోడ్స్ 182వ జయంతి సందర్భంగా మంగళవారం ఆచంట రైతు సంఘం వద్ద జై శ్రీ దుర్గా దేవి వెల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆచంట మండల సిఐటియు అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనముగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సేవా కార్యక్రమంలో భాగంగా ప్రయాణికులు వాహనదారుల సౌకర్యార్థం మజ్జిగను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోఅసోసియేన్అధ్యక్షులు కేతానాగాంజనేయులు కోశాధికారి కాండ్రేకుల శ్రీహరి విడాల శ్రీను కేతా తాతారావు కాండ్రేగుల కనకేశ్వరరావు కుడపూడి గోపాలకృష్ణ మూర్తి కేతా రాంపండు కేత వెంకటకృష్ణ మంచిగంటి నాగరాజు కాండ్రేగుల వెంకటేశు జుత్తిగ మహేష్ బాబు బండి శివన్నారాయణ కడలి ధర్మరాజు వాసంశెట్టి సోమరాజుబో క్క లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి గర్భగుడిలో
# స్వామి పాదాలు తాకిన సూర్యకిరణాలు





**గుంతకల్లు ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు విశ్వావసు ఉగాది పురస్కరించుకొని తలారి పరశురాములు శకుంతలమ్మ దంపతులచే ఆలయంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించ డం జరిగినది అర్చకులు రాకేష్ చెన్నకేశవ స్వామి మాట్లాడుతూ ఈరోజు విశ్వా వాసు ఉగాది రోజున ఆలయంలో చాలా విశేషంగా లక్ష్మీనారాయణ స్వామిని తాకిన సూర్యనారాయణ కిరణాలు దీని వలన చాలా మంచి జరుగుతుందని కొలిచేవారికి కొంగుబంగారమై మహా క్షేత్రంగా వెలుగుతుం దని అన్నారు.శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారికి బియ్యం కొలవసేవ చేయడం తో పాటు ఈరోజు శ్రీనివాస శ్రీనివాస చక్రవర్తి వారి సతీమణి పద్మశ్రీ వారి కుమారుడు ప్రశాంత వారి చేతుల మీదగా స్వామివారికి వెండితో చేయించిన 35000 రూపాయలు విలువగల శంకు చక్ర నామాలతో ఆరు మూర ల జంజం చేయించడం జరిగినది.స్వామి అమ్మవారి తో ప్రత్యేక పూజలు నిర్వహిం చి వారికి స్వామివారి వస్త్రా లు శాలవాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగిన ది.అనంతరం నిత్య అన్నప్రసాదం వికరణలో ఈరోజు అటాకు ఉగాది పచ్చళ్ళు సాంప్రదాయ పంచపక్ష పరమాన్నాలతో భోజనాలు ఏర్పాటు చేయడం,రవి,రామంజనమ్మ దంపతులు, కొడుకు పుట్టిన రోజు పురస్కరించుకొని చేయించడం జరిగినది. అనంతరం జి కొట్టాల గ్రామానికి చెందిన జయలక్ష్మి సంజీవ రాయుడు దంపతు లు అన్నదానమున 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగాఈరోజు 785 రోజులు అవుతుందని తెలపడానికి సంతోషిస్తూ ఈరోజు ఉగాది సందర్భంగా వారు ప్రత్యేక హెూదాలతో పాటు బియ్యం కొలవ సేవ పెద్ద సంఖ్యలో భక్తులు రావడం స్వామి అమ్మవారు ఆశీస్సులు పొందడం జరిగిన దని,మూడు రోజులు స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయని పట్టణ పల్లె ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ ప్రజలకు భక్తులకు అందరికీ ఉగాది విశ్వా వసు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆలయ ట్రస్ట్ కమిటీ ద్వారా తెలియజేస్తూ అందరూ సుఖ సంతోషాలతో అష్టరాయురా రోగ్యాలతో పాడిపంటలతో మంచి జరగాలని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు.

# అర్హతే ప్రామాణికం

**పార్టీలకు అతీతంగా ఎన్టీఆర్ భరోసా ఫించన్లు**

**కిడ్నీ సమస్యతో భాదపడుతున్న వ్యక్తికి రూ.10 వేలు అందజేత**



**జి సిగడాం,ప్రజా జ్యోతి న్యూస్ :** కులం,మతం, వర్గం, ప్రాంతం వంటి వాటికి అతీతంగా ప్రజా సంక్షేమమే ద్యేయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హయంలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని మాజీ సర్పంచ్ బూరాడ వెంకట రమణ,గ్రామ సర్పంచ్ సాకేటి నాగరాజు అన్నారు.ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడు కుదుటి ఈశ్వర రావు అదేశాల మేరకు జి సిగడాం మండలం వాంద్రంగి గ్రామం లో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు ఫించన్లు అందజేశా రు. ఈ సందర్భంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్న యతిరాజుల సూర్యనారా యణ కు రూ. 10 వేల ఫించన్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టగానే ప్రతీ నెల ఒకటవ తేదీ నాటికి లబ్దిదారుల ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా ఫించన్లు అందజేస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ప్రతీ నెలా ఒకటవ తేదీ రాష్ట్రంలో పేద, సామాన్య ,మద్య తరగతి వర్గాలకు , దివ్యాంగులకు ఫించన్లు అందజేయడం జరుగుతుందన్నారు.ఎన్టీఆర్ భరోసా పేద ప్రజలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది , కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ప్రభుత్వ లక్ష్యం..

**ముఖ్యమంత్రి చంద్రబాబు..**

**కొత్త గొల్లపాలెంలో పేదల సేవా కార్యక్రమంలో ముఖ్యమంత్రి..**

**స్టాల్స్ ను తిలకించిన సీఎం..**

**పేదల స్థితిగతులను ఆరా తీసిన ముఖ్యమంత్రి..**








**బాపట్ల, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పేదల జీవితాలలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.మంగళవారం, చినగంజాం మండలం కొత్త గొల్లపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పేదల సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మరియు సెర్ప్ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించే వివిధ పథకాల ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారుల జీవన స్థితి గతుల పై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్థోపెడికల్ వికలాంగత్వం గల కోణంకి గ్రామం కు చెందిన తాళ్లూరి జకరయ్య మరియు నాగులపాలెం, ఉప్పుటూరు గ్రామం, పర్చూరు మండలం కు చెందిన మోహన్ రావు లకు చిలకలూరిపేటకు చెందిన అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ అందజేసిన స్కూటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి అందజేశారు. ఒక్కొక్క స్కూటీకి ఒక లక్ష యాభై వేలు రూపాయలు చొప్పున మొత్తం 3 లక్షలు ఖర్చయిందని తెలిపారు. లబ్ధిదారుల స్థితిగతుల గురించి అయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి,ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, , బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సెలగల రాజేష్ బాబు, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన గుంతకల్లు ముస్లిం మైనార్టీ నాయకులు



**గుంతకల్లు ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** ముస్లిం సోదరులు పవిత్రంగా భావించే పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం గుంతకల్లు పట్టణంలోని ఈద్గా మైదానం నందు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నమాజ్ చేసుకొని వచ్చినటువంటి ప్రతి ముస్లిం సహెూదరులంద రిని గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు ముస్లిం సోదరులను కలిసి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేయడం పట్టణంలో ని ప్రతి ముస్లిం సోదరులందరి కీ కూడా చాలా సంతోషకరమై న విషయంగా భావించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి వారి సోదరులకు ప్రత్యేక గా గుంతకల్లు పట్టణ మైనార్టీ సోదరుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తు న్నామని,తెలుగుదేశం పార్టీ మైనార్టీ సోదరులమందరము గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులందరికీ విలేకరుల సమావేశం ద్వారా మా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ముస్లిం మైనారిటీ సోదరులు గుజిరి మహమ్మద్ ఖాజా 22 వార్డు పిఎస్ మస్తాన్, 2 వ వార్డ్ షేక్ ఫజులు 35 వార్డ్ .కె వలి భాష. 22 వ వార్డు, టెంకాయల యూసుఫ్ 24 వార్డు. సద్దాం హుస్సేన్ 23 వ వార్డు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలపై కమిషనర్‌కు వినతి పత్రం అందించిన బిజెపి పట్టణ కమిటీ అధ్యక్షుడు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య



**బద్వేల్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణం 32వ వార్డు కుమ్మరి కొట్టాలోని, బీసీ కాలనీ ప్రజల సమస్యలను బిజెపి బద్వేల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో వార్డులోని సమస్యలను బద్వేల్ మున్సిపల్ కమిషనర్ కు తెలియజేస్తూ బీసీ కాలనీలో సిమెంట్ రోడ్లు వేయాలని డ్రైనేజీ కాలువలు నిర్మించాలని చిన్నపిల్లలు చదువుకోవడానికి అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని వీధిలైట్లతో సమస్యగా ఉందని అదేవిధంగా నాలుగు ఎకరాల స్మశాన స్థలాన్ని ప్రభుత్వం ఏనాడో కేటాయించినా అందులో తమకు హక్కు లేదని చెప్పి దూదేకుల కులస్తులు అడ్డుపడడం జరుగుతుందని పై విషయాలన్నీ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకొని రాగా కమిషనర్ కూడా క్షేత్రస్థాయిలో బీసీ కాలనీలో పర్యటించి మీ సమస్యలను తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు కుప్పాల నరసింహులు, ఉపాధ్యక్షుడు మద్దిశెట్టి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి ముఖం.శ్రీనివాస్, కార్యదర్శులు తిరుపతిరెడ్డి, సనమాల బాల చిన్నమ్మ, వార్డు ప్రజలు బండారు శ్రీనివాసులు, సుంకర రాములు, కత్తి నరసింహులు, సుంకర పుల్లయ్య, సుంకర చిన్న వెంకటస్వామి, కాలువపల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికం

- పార్టీలకు అతీతంగా ఎన్టీఆర్ భరోసా ఫించన్లు
- కిడ్నీ సమస్యతో భాదపడుతున్న వ్యక్తికి రూ.10 వేలు అందజేత



**జి సిగడాం,ప్రజా జ్యోతి న్యూస్ :** కులం,మతం, వర్గం, ప్రాంతం వంటి వాటికి అతీతంగా ప్రజా సంక్షేమమే ద్యేయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హయంలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని మాజీ సర్పంచ్ బూరాడ వెంకట రమణ,గ్రామ సర్పంచ్ సాకేటి నాగరాజు అన్నారు.ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడు కుదుటి ఈశ్వర రావు అదేశాల మేరకు జి సిగడాం మండలం వాంద్రంగి గ్రామం లో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు ఫించన్లు అందజేశారు. ఈ సందర్భంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్న యతిరాజుల సూర్యనారాయణ కు రూ. 10 వేల ఫించన్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టగానే ప్రతీ నెల ఒకటవ తేదీ నాటికి లబ్దిదారుల ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా ఫించన్లు అందజేస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ప్రతీ నెలా ఒకటవ తేదీ రాష్ట్రంలో పేద, సామాన్య ,మద్య తరగతి వర్గాలకు , దివ్యాంగులకు ఫించన్లు అందజేయడం జరుగుతుందన్నారు.ఎన్టీఆర్ భరోసా పేద ప్రజలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది , కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన వార్షిక అప్పులు , జీవనోపాదుల ప్రణాలిక శిక్షణా తరగతులు

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో స్థానిక వెలుగు కార్యాలయంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక అప్పులు , జీవనోపాదుల శిక్షణా తరగతులు మంగళవారం తో ముగిశాయి. ఈ సందర్భంగా ఏపీయం లు ఆర్ రామ మూర్తి , గురుగుబెల్లి శ్యామలరావు మాట్లాడుతూ రుణం , జీవన ఉపాధుల కార్యాచరణ పై వి. ఓ. ఏ లకు , ఎన్యుమరేటర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ అందించడం జరిగిందన్నారు. ఈ శిక్షణా లో భాగంగా ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఎన్యుమరేటర్లు స్వయం శక్తి సంఘాల సభ్యురాలు ఇంటి వద్దకు వెళ్లి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. జీవన ఉపాదులను మెరుగు పరుచుకునేందుకు కావలసిన అవసరాలు ,అవసరాలకు గాను ఎంత రుణం కావాలి అనేది తెలుసుకుంటారని పేర్కొన్నారు. పిల్లల పెళ్ళిళ్ళు , చదువులు, ఇంటి అవసరాలు , గృహ నిర్మాణాలు , వైద్య అవసరాలు, స్వయం ఉపాధి కొరకు ఎంత రుణం అవసరం అవుతుందో దాని ప్రకారం రుణం అందించడం జరుగుతుందని తెలిపారు. ఏ నెలలో ఎంత కావాలో దాని ప్రకారం రుణం పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ జీవన ఉపాధి ప్రణాలికను స్వయం శక్తి సంఘాల సభ్యులే తయారు చేసుకోవడం ద్వారా ఒక సంవత్సరం లో ఎంత రుణం అవసరం అవుతుందనే విషయం తెలిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు రవి కుమార్ , మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పైడి అరుణ , వి. ఓ. ఏ లు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతీ పేదవానికి భరోసాగా ఎన్టీఆర్ ఫించన్

**ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**

**రణస్థలం,ప్రజా జ్యోతి న్యూస్:** అభివృద్ధి , సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తూ ముందుకు సాగుతుందని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు,రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. రణస్థలం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా నూతన ఫించన్లు పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేరుగా లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్ళి ఫించన్లు అందజేశారు. పెన్షన్ అందుకున్న ప్రతీ ఒక్క లబ్దిదారుడి కళ్ళలో ఆనందాన్ని చూసి ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. గత ప్రభుత్వంలో



వృద్ధులు, దివ్యాంగులు, వితంతు మహిళలు పింఛన్ కోసం పడిగాపులు పడే వారిని చెప్పారు. కానీ నేడు సీఎం చంద్రబాబు హయాంలో ప్రజలకు ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేసి పేదల కళ్ళల్లో ఆనందం నింపుతున్నారని వివరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ, అభివృద్ధి పనులు సరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ



కార్యక్రమంలో సెక్రటరీ చంద్రశేఖర్ , కిరణ్ , యాదవతి , కుషాల్ , ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ , సువ్వాడ రామారావు , కేలం వెంకటరావు , గొర్లె లక్ష్మణ్ రావు , మహదాసు మంగమ్మ , పిన్నింటి రమణ , గొర్లె శ్రీను , పిన్నింటి శ్రీను , కేలం కేశవ , మా%శీ%తి అప్పల నాయుడు , కరిమజ్జి శ్రీను , శంకర్ , పెద్దలు, యువత పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సిఎంఆర్ఎఫ్ చెక్కులను 21 మందికి అందజేత.




**ప్రజాజ్యోతి న్యూస్)/జీలుగుమిల్లి** వివిధ వ్యాధులతో బాధపడుతూ చికిత్స పొందుతున్న వారికి ఆదరాగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 21 మందికి లబ్ధిదారులకు 20 యొక్క లక్ష రూపాయలు చెక్కులు అందజేసినట్లు పోలవరం శాసనసభ్యులు బాలరాజు చెప్పారు. ఏలూరు జిల్లా పోలవరం నారా చంద్రబాబు నాయుడు దయతో , పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కి కృషితో సీఎంర్ఫ్ చెక్కులు 21 మంది లబ్ధిదారులకు విడుదల చేయడం జరిగింది. నేడు 21 మంది లబ్ధిదారులకు సత్వరమే పంపిణీ కార్యక్రమం, సుమారు 20,57,566/-రూపాయల చెక్కులను మ్మెల్యే చిర్రి బాలరాజు , లబ్ధిదారుల సంబంధిత జనసేన పార్టీ 7 మండల ప్రెసిడెంట్స్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మన పోలవరం నియోజకవర్గం పై సీఎం నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చూపిస్తున్నటువంటి చొరవకి నియోజకవర్గము తరపున నా ప్రత్యేకమైన హృదయపూరక ధన్యవాదాలు తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పోలవరం నియోజవర్గంలోని జనసేన కార్యకర్తలు, అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే..

**బాపట్ల, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పట్టణం లో 11వ వార్డు, 14వ వార్డు,16వ వార్డులలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,చీరాల గోవర్ధన్ రెడ్డి,సూరగాని శేఖర్, శ్రీనివాసరావు, సురేష్,నర్రా వీరాంజనీలు,బీమా కోటేశ్వరరావు,పసుపులేటి శివ,కొటికలపూడినాగేశ్వరరావు, సుబ్బారావు, తిరుమలశెట్టి సాంబశివరావు, ఫరీద్ మస్తాన్,మందపాటి ఆంధ్రెయ,శీలం శ్రీనివాసరావు,భీమా లీలా కృష్ణ ,జిట్టా ప్రమీలా రాణి, తులసీ కుమారి,జిట్టా శ్రీనివాసరావు,అంజనేష్, రాఘవేంద్ర,రాణి,ప్రసాద్ మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గజవాహనంపై శ్రీ కోదండరామస్వామివారి అభయం..



**ఏప్రియల్ 1,(ప్రజా జ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి :** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు మంగళవారం రాత్రి 7 గంటలకు స్వామివారు గజవాహనంపై భక్తులకు అభయమిచ్చారు. గజరాజులు, వృషభాలు, అశ్వాలు ముందు కదులుతుండగా, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా స్వామివారు నాలుగు మాడవీధుల్లో విహరించారు. భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజనాలు అందించారు. సనాతన హైందవ ధర్మంలో గజ వాహనానికి విశిష్ఠ ప్రాధాన్యత ఉంది. రాజసానికి ప్రతీక మదగజం. రణరంగంలో కానీ, రాజ దర్బాలలో కానీ, ఉత్సవాల్లో కానీ గజానిదే అగ్రస్థానం. అటువంటి వాహనసేవలో భక్తులు సదా కోదండరాముని హృదయ పీఠికపై ఉంచుకుంటే స్వామికృపకు పాత్రులు అవుతారని ఈ వాహన సేవ తెలుపుతుంది. ఇదిలా ఉండగా, మధ్యాహ్నం 3 గంటలకుశ్రీ సీత, లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీ కోదండ రాముల వారి ఉత్సవ మూర్తులకు వసంతోత్సవం, ఆస్థానం నిర్వహించారు. వాహన సేవల్లో ఊరేగి అలసిన స్వాములకు ఉపశమనం కల్పించడానికి వసంతోత్సవం నిర్వహిస్తారు.

## గుమ్మరేగుల గ్రామంలో మురళిరాజు పర్యటన..

**సర్పంచ్ రామకృష్ణ కుమార్తె వివాహ వేడుకకు పాల్గొన్న మురళిరాజు..**




**కాకినాడ, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** రౌతులపూడి మండలం గుమ్మరేగుల గ్రామంలో సర్పంచ్ రాపర్తి రామకృష్ణ కుమార్తె వివాహ వేడుకకు ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ,సర్పంచులు,కోలా తాతబాబు,జువ్వల దొరబాబు,పోకనాటి వెంకటేశ్వరరావు, దోమలంక బాబ్జి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## త్వరలోనే అత్యాధునిక సౌకర్యాలతో ప్రయాణికుల సేవలోకి - డైరెక్టర్ సత్యనారాయణ




**ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి ) తిరుపతి జిల్లా ప్రతినిధి** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల శ్రీవారి పాదాల చెంత, అత్యాధునిక సౌకర్యాలతో తిరుపతి రైల్వే స్టేషన్ రూపుదిద్దుకుంటుంది.

మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో రైల్వే స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ, త్వరలోనే ఈ స్టేషన్‌ను ప్రయాణికుల సేవలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికరణ మరియు సుందరీకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సత్యనారాయణ గారు చెప్పారు. దశలవారీగా 300 కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో ఈ ప్రాజెక్టు కొనసాగుతుందని, మొదటి దశలో మూడు అంతస్తులు, రెండవ దశలో మొత్తం పది అంతస్తుల భారీ భవనం నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ విశాలమైన రైల్వే స్టేషన్లో 20 లిఫ్టులు, 22 ఎస్కలేటర్స్ ఏర్పాటు చేయబడతాయి. ఈ ఆధునిక సౌకర్యాలతో తిరుపతి రైల్వే స్టేషన్ దేశంలోనే ప్రముఖ స్టేషన్గా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను నార్త్ ఇండియా వీరేంద్ర కన్స్ట్రక్షన్స్ కంపెనీ చేపడుతోంది. ఇప్పటికే రైల్వే ఎక్స్టెన్షన్ ప్లాట్‌ఫామ్ పనులు పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చినట్లు సత్యనారాయణ గారు వెల్లడించారు. వేసవి కాలంలో ప్రయాణికులు ఇబ్బంది పడకుండా త్రాగునీటి సమస్యను పరిష్కరించినట్లు స్టేషన్ డైరెక్టర్ తెలిపారు. అలాగే ప్రయాణికుల వసతి సౌకర్యాలను మెరుగుపరుస్తూ, తిరుపతి రైల్వే స్టేషన్‌ను ప్రపంచ ప్రఖ్యాతిగాంచే విధంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. విలేకరుల సమావేశం అనంతరం సత్యనారాయణ గారు నిర్మాణ పనులను పరిశీలించి, సిబ్బందికి వేగవంతంగా పనులు చేయాలని సూచించారు. స్టేషన్ మాస్టర్ చిన్న రెడ్డప్ప, ఆర్‌పీఎఫ్, జి ఆర్‌పీఎఫ్, కన్స్ట్రక్షన్ సూపర్వైజర్లు, ఇంజనీర్లు, ఏజెన్సీ సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు. వేగవంతంగా జరుగుతున్న తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు పూర్తయిన తర్వాత, ఈ స్టేషన్ విశ్వ విఖ్యాతిగాంచే రీతిలో ప్రయాణికులకు సేవలు అందించనుంది.

## తిరుమల మొదటి ఘాట్ రోడ్లో ప్రమాదం.. పలువురికి గాయాలు...

**ఏప్రియల్ 1,(ప్రజా జ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి**



తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో ప్రమాదం జరిగింది. తిరుమలలో అనధికారికంగా వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి తిరుపతికి తరలించే క్రమంలో ఈ ఘటన చోటు చేసుకుంది. టిటిడి కి చెందిన టెంపోలో 19 మందిని తిరుమల నుండి తిరుపతి తరలిస్తుండగా అలిపిరికి దగ్గరలో ఉన్న ఒకట మలుపు వద్ద టెంపో బ్రేక్ ఫెయిల్ అవడంతో ఈ ప్రమాధం సంబవించిది. అయితే ఈ ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా మిగిలిన వారు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. ఇది ఇలా ఉండగా ప్రమాదం జరిగిన స్థలానికి విజిలెన్స్ సిబ్బంది చేరుకొని క్షతగాత్రులను 108 లో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. అలాగే రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు చర్యలు చేపట్టారు.

## ఉద్యోగ విరమణ చేసిన వారిని సత్కరించిన జిల్లా ఎస్పీ..



**కాకినాడ, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోలీస్ శాఖ లో సుదీర్ఘకాలం ఉద్యోగ విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ అదనపు సబ్ ఇన్స్పెక్టర్, ఇద్దరు హెూంగార్డ్ లను కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ సత్కరించి, అభినందించారు. కాకినాడ జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం ఉద్యోగ విధులు నిర్వహించి రిటైర్ అయిన 1987 సంవత్సరంకి చెందిన పిఠాపురం రూరల్ అదనపు ఎస్ఐ ఎస్వీ రాజారావు, మరియు హెూంగార్డులు డి ప్రసాద్, పి సూరిబాబు లను జిల్లా పోలీసు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఎస్పీ సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి రావాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలను తొందరలోనే అందెల చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనా అధికారి ని ఎస్పీ ఆదేశించారు. పదవీ విరమణ చేసిన అధికారుల భవిష్యత్తు జీవితం ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో ఐశ్వర్య ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో జీవించాలని ఎస్పీ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలోపోలీస్ అధికారులు, పోలీస్ యూనియన్ సభ్యులు, పదవీ విరమణ చేసిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు కి ఘన వీడ్కోలు..

మీ సేవలు చిరస్మరణీయం..
జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా..



**అనకాపల్లి, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అనకాపల్లి ఎస్.బి డీఎస్పీ గా ఉద్యోగ విరమణ చేసిన బి.అప్పారావు దంపతులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఘనంగా సత్కరించారు. మంగళవారం అనకాపల్లి పట్టణంలోని సన్ క్యాస్టల్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో డీఎస్పీ కుటుంబ సభ్యులు, పోలీస్ శాఖ అధికారులు, స్నేహితులు, సహచరులు పాల్గొని డి.ఎస్.పి అప్పారావు ఆయన సేవలను కొనియాడారు.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, "మీ అంకితభావం, పట్టుదల, నిబద్ధత, విధేయత పోలీస్ శాఖకు గొప్ప మార్గదర్శకం. మీరు సమర్థవంతంగా నిర్వహించిన విధులు మా అందరికీ ఆదర్శప్రాయంగా ఉంటాయి," అని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, కుటుంబంతో ఆనందంగా గడపాలని సూచించారు. పోలీస్ శాఖ నుంచి అవసరమైన అన్ని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమయానికి అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఉద్యోగ విరమణ చేసిన బి.అప్పారావు 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందించి, అనేక కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన సమర్థత, నిబద్ధత, సేవాతత్పరత, నైపుణ్యాలను కొనియాడారు. పోలీస్ శాఖ లక్ష్యాలను నెరవేర్చడంలో అత్యుత్తమ కృషి ప్రదర్శించారు. మీ సహాయ సహకారంతో పోలీస్ శాఖకు గొప్ప పేరు తెచ్చారు," అని అన్నారు. సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన అప్పారావు మాట్లాడుతూ, "ఈ విధంగా ఘనంగా వీడ్కోలు పలకడం, సత్కరించడం మా జీవితంలో మరుపురాని సంఘటన. పోలీస్ శాఖలో చేసిన సేవలను గుర్తుంచుకుని మా సేవలను స్మరించుకోవడం ఆనందదాయకం," అని అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్పీ రవివర్మ, అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహన రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, మహిళా పోలీస్ డీఎస్పీ ఇ.శ్రీనివాసు, ఏవో ఏ.రామ కుమార్, సిఐలు లక్ష్మణ మూర్తి, బాల సూర్యారావు, లక్ష్మీ, జిల్లాలోని ఇతర సిఐలు, ఎస్ఐలు, పదవీ విరమణ పొందిన డీఎస్పీ కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

**విధులు నిర్వహించిన పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ**



ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో సమర్థవంతంగా బందోబస్తు విధులు నిర్వహించిన పోలీసులను బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు. మంగళవారం బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ కొత్తగొల్లపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "పేదల సేవలో" కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యాటన నిమిత్త సౌత్ కోస్టల్ జోన్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాటి, జిల్లా ఎస్పీ స్వయంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి సీసీ కెమెరాల ఆధారంగా పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పోలీస్ అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. ముందు నుంచే జిల్లా ఎస్పీ అద్భుతమైన ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేసి, నూతన సాంకేతిక విధానాన్ని వినియోగించుకొని హెలిపాడ్ నుండి ప్రజా వేదిక వరకు ప్రతి ఒక్క ప్రదేశం కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి మొత్తం బందోబస్తు విదానాన్ని పరిశీలిస్తూ పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసే విధంగా తీసుకున్న చర్యలను ఐజి అభినందించారు. ఉన్నతాధికారుడా ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీసులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. హెూంగార్డ్ నుండి అడిషనల్ ఎస్పీ స్థాయి వరకు ప్రతి ఒక్కరు ప్రతిక్షణం అప్రమత్తంగా వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించడం వలన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిసిందన్నారు. హెలిప్యాడ్, సభావేదిక, గ్యాలరీలలో, పార్కింగ్ ప్రదేశాలలో, ట్రాఫిక్ డైవర్షన్ చేసే ప్రదేశాలలో, చెకింగ్ పాయింట్ లలో, ఇతర సెక్టార్ లలో నియమించిన పోలీస్ అదికారులు, సిబ్బంది వారి విధులు అంకిత భావంతో నిర్వహించడం వలనే ముఖ్య మంత్రి గారి జిల్లా పర్యటన ప్రశాంతంగా ముగిసిందని, బందోబస్తు విధులను సమర్థవంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులను బాపట్ల ఎస్పీ అభినందించారు.

# ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు




**ఏప్రియల్ 1, (ప్రజా జ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల ట్రాఫిక్ సిఐ సంజయ్ కుమార్ ఆధ్వర్యంలోఎస్ వి ఓరియంటల్ డిగ్రీ, పీజీ కాలేజీలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలతో పాటు హెల్మెట్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విద్యార్థులకు చెప్పారు. వాహనాలను డ్రైవింగ్ చేస్తున్న సమయంలో హెల్మెట్ తప్పని సరిగా దరించాలన్నారు. హెల్మెట్ ధరించడం వల్లన ఎదైన యాక్సిడెంట్ జరిగినప్పుడు మన ప్రాణాలకు రక్షణ కవచంగా ఉంటుందని విద్యార్థులకు వివరించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటు వాహనం నడిపితే...రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించ కూడా అడ్డదిడ్డంగా వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయన్నారు. యువత మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని హితవు పలికారు.

మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లన ఎదైన యాక్సిడెంట్ జరిగితే.. ఆ కుటుంబ సభ్యులు పడేబాద వర్ణన తీతం అన్నారు.

మనం కుటుంబ సభ్యులకు భాదకల్గించ కుండా ఉండాలంటే మద్యం సేవించ కుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అని అన్నారు.వాహనం నడిపే ప్రతిఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని.... లైసెన్సు లేనివారి పై చర్యలు తప్పవు అని హెచ్చరించారు.సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

సైబర్ నేరాలు పై విద్యార్థులగా మీరు కూడా ప్రతి ఒక్కరిని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత మీ పైన ఉందాన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ వి ఓరియంటల్ కాలేజీ సిబ్బంది డాక్టర్ ఈడి హేమంత్ కుమార్, కె. భూపతి నాయుడు, ఆర్.సంజాయ్ రెడ్డి, ఏ. అన్నపూర్ణ, డాక్టర్ ఓ.వి. బాస్కర్, శర్మ పాల్గొన్నారు.

## పశువుల తొట్టెలకు శ్రీకారం- ఏజెన్సీ ప్రాంతాలలో. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.



**( ప్రజాజ్యోతి న్యూస్)/జీలుగుమిల్లి** ఏజెన్సీ ప్రాంతంలో పశువులకు నీటి తొట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల త్రాగునీటి తోట్ల నిర్మాణం కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు విచ్చేసి , కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ,ఏపీవో , మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము అడపా నాగరాజు , మెట్ట బుచ్చిరాజు మరియు వెటర్నరీ %ఐతీ%.ప్రసన్న , %ఎ%.కళ్యాణి మరియు సిబ్బంది, ఎంఎన్ఆర్ ఈజీఎస్ టి ఏ లు, సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ



**రణస్థలం , ప్రజా జ్యోతి న్యూస్ :** రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు , స్థానిక సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు పరిసరాల పరిశుభ్రత లో భాగంగా చెత్త సేకరణ పై ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది తో వీధులలో దర్శమిస్తున్న చెత్త కు సేకరించే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని తెలిపారు.ప్రతీ ఒక్కరూ తమ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## ధర్మవరం గ్రామంలో మురళీరాజు పర్యటన




**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** అప్పన్న మనవరాలు జన్మదిన వేదికలో పాల్గొన్న మురళీరాజుల ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో రాపా అప్పన్న మనవరాలు రాజేష్ కుమార్తె జన్మదిన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన బిఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ఉ% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు ,జువ్వల దొరబాబు ,ముచ్చర్ల దాసు ,యాళ్ల ఏసు ,పోకనాటి వెంకటేశ్వరరావు దోమలంక బాబ్జి ,జువ్వల శేఖర్ భాస్కర్ , సామ్యూల్ ,శేఖర్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దేవాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ఇటీవల మార్చి 29 వ తేదీన జలుమూరు మండలం లో వివిధ ఆలయాల గోడలు పై రాసిన రాతలకు పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పొందూరు మండలంలో కొంచాడ చర్చ్ , ఆంజనేయ స్వామి ఆలయాల్లో స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్. ఐ మాట్లాడుతూ ప్రతీ ఒక్క ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆభరణాల దోపిడీలు , విగ్రహాల విధ్వంసం వంటి వాటిని నివారించడానికి ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం కొంచాడ గ్రామంలో సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు , సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.

## జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి... పుష్పగుచ్ఛం అందజేసిన జిల్లా ఎస్పీ...



**బాపట్ల జిల్లా ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ కొత్తపాలెం పేదల సేవ కార్యక్రమంలో పాల్గొనేందుకు లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేసేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి కి బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెలిపాడ్ వద్దకు వెళ్లి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పాన్ని అందజేశారు

## సీఐ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న కానిస్టేబుల్ శేఖర్ బాబు



**బద్వేల్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** అట్లూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శేఖర్ బాబు విధి నిర్వహణలో వారి సేవలను గుర్తించి జిల్లా ఎస్పీ పంపిన ప్రశంసా పత్రాన్ని సీఐ నాగభూషణ్. ఎస్ఐ రామకృష్ణ. చేతులమీదుగా మంగళవారం సాయంత్రం బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్లో ప్రశంసా పత్రాన్ని శేఖర్ బాబు అందుకున్నారు, అనంతరం సీఐ నాగభూషణ్ ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో శేఖర్ బాబు ఎంతగానో కృషి చేశారన్నారు, వారి సేవలను గుర్తించి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు, రాబోవు రోజుల్లో విధి నిర్వహణలో తమ సేవలు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని అభినందించారు.

## జిల్లాకు బిజెపి నూతన అధ్యక్షుడు బంగారు బాబు...



**బాపట్ల జిల్లా ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** జిల్లా కేంద్రమైన బాపట్ల పట్టణ జిల్లా బిజెపి కార్యాలయంలో బిజెపి ఎలక్షన్ పరిశీలకుల ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా బిజెపి అధ్యక్షుడిగా కొండముది బంగారు బాబును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బంగారు బాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి కి నేను ఎంతో రుణపడి ఉంటాను అని కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ బుక్కరాయసముద్రం మండల సమితి జాఫర్ అన్న పుట్టినరోజు వేడుకలు





**ప్రజా జ్యోతి రిపోర్టర్ లగినేని విశ్వేశ్వర అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 01/04/2025 జిల్లా కార్యదర్శి సి జాఫర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బుక్కరాయసముద్రం మండల సమితి జాఫర్ అన్న పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది సిపిఐ మండల కార్యదర్శి కే మరి స్వామి రైతు సంఘం నాయకులు బండి రామకృష్ణ శ్రీనివాసరావు చిన్న తిరుపతయ్య మండల కార్యవర్గ సభ్యులు ఎల్ ఈశ్వర్ సుభహాన్ నాగేంద్ర మునీరు తదితరులు పాల్గొనడం జరిగింది

## లబ్దిదారులకు పెన్షన్ లను పంపిణీ చేసిన - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**ఏప్రియల్ 1,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం ఉదయం పల్లె వీధి, ఎల్లపురెడ్డి కాలనీలల్లో లబ్ధిదారులకు పెన్షన్ లను పంపిణీ చేశారు. నగరంలో 18,714 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 21లక్షల 47వేల రూపాయలు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను ప్రతి నెలా ఒకటవ తేదీ ప్రభుత్వం ఇస్తోందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు లబ్దిదారులకు పెంచిన పెన్షన్ లను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వస్తుందన్నారు. గత ప్రభుత్వం రెండు వేల నుంచి మూడు వేలకు పెంచేందుకు ఐదేళ్లు తీసుకుందని ఆయన ఆరోపించారు. లబ్ధిదారులకు ఇచ్చిన పెన్షన్ కన్నా గత ప్రభుత్వం పబ్లిసిటీ కి పెట్టిన ఖర్చే ఎక్కువన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఎన్నికల హామీలు నెరవేర్చడంలో ముందున్నారని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత సీఎం, డిప్యూటీ సీఎం లు ఇస్తున్నారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలలకే ఇది మంచి ప్రభుత్వమని ప్రజల చేత అనిపించుకుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షం అనేది లేకుండా ప్రజలు తీర్పు ఇస్తారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జనసేన, టిడిపి, బిజెపి, ముఖ్య నేతలు మరియు కార్పొరేటర్లు, కూటమి పార్టీల కార్యకర్తలు, స్థానికులు తదితరులు.

## పురాతన దేవాలయాలు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

### దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు దశ నిర్దేశం చేసిన ఎమ్మెల్యే పితాని



**పోడూరు, ఫిబ్రవరి 1,ప్రజాజ్యోతి న్యూస్.** ప్రాచీన పురాతనమైన దేవాలయాల అభివృద్ధికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆచంట ఎమ్మెల్యే రాష్ట్ర శాసనసభ హక్కుల కమిటీ చైర్మన్ పితాని సత్యనారాయణ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోడూరు మండలం కొమ్ము చిక్కాల క్యాంపు కార్యాలయంలో దేవాలయ ధర్మాదాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దాతల సహకారంతో పురాతన దేవాలయాలు ఆధునికరించాలని అన్నారు రానున్న పుష్కరాలు నిమిత్తం వశిష్ట గోదావరి కి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవాలయాలు సుందరీకరించాలని కోరారు అలాగే కోడేరు రేవు దగ్గర కొత్త హంగులతో ఆలయాన్ని నిర్మాణం చేపట్టాలని కోరారు ఆచంట ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి కోడేరు శివాలయం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు పుష్కర రేవులను ఆధునికరించాలని ఇప్పటికే పలు సూచనలు చేసామని తలనుగుణంగా అంచనాలు సిద్ధం చేయాలని అన్నారు. నత్తా రామేశ్వరం జుత్తిగ దేవాలయాలు అభివృద్ధి పరచాలని కోరారు నత్తా రామేశ్వరంలో స్థానిక కోనేరులో గోస్తానీ నది నుండి కోనేరులోకి మురుగునీరు రాకుండా వాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. కొటాలపర్రు లోని ఆలయానికి కోనేరు ఆధునీకరణ పనులు చేపట్టాలని కోరారు ఈ ఆలయాన్ని స్వయంగా అధికారులు సందర్శించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఆచంట రామేశ్వర స్వామి ఆలయం గాలిగోపురం ఎదురుగా ఉన్న షెడ్లను తొలగించి ఆలయం కొత్త హంగులు వచ్చేలా సుందరీకరించాలని కోరారు. భీమలాపురం కరుగోరుమిల్లి పెదమల్లం మాచేనమ్మ అమ్మవారి ఆలయంవద్ద రేవును నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# క్రైస్తవులపై జరుపుతున్న అసాంఘిక శక్తుల అఘాయిత్యాలు ఆపాలి

## తెలుగు రాష్ట్రాల క్రైస్తవ సంఘాల డిమాండ్.





**ఆచంట ఏప్రియల్ 1 ప్రజాజ్యోతి న్యూస్ :** మతం ముసుగులో పలువురు అసాంఘిక శక్తులు క్రైస్తవులపై చేస్తున్న అఘాయిత్యాలు నిలుపుదల ఆపాలని తెలుగు రాష్ట్రాల క్రైస్తవ సంఘాల ప్రజలు డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆచంట నియోజకవర్గ పరిధిలోని మార్టేరు నాలుగు రోడ్ల జంక్షన్ లో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై విచారణ వేగవంతం చేసి అసాంఘిక శక్తులను కఠినంగా శిక్షించాలని క్రైస్తవ సంఘాల ప్రజలు శాంతియుత ర్యాలీ మానవహారం చేశారు ఈ సందర్భంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో రెవరెండ్ తిమోతి రాజు మాట్లాడుతూ రాజమండ్రిలో మతం ముసుగు లో పలువురు క్షుద్ర శక్తులు రాజమండ్రి ప్రధాన రహదారిలో ప్రయాణిస్తున్న పాస్టర్ ప్రవీణ్ను యాక్సిడెంట్ చేసినట్లు పోలీసు అధికారులు సిసి ఫుటేజ్ లో ప్రజలకు చూపించిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని రెవరెండ్ తిమోతి రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు పాస్టర్ ప్రవీణ్ మృతి పై విచారణ వేగవంతం చేసి మతం ముసుగులో క్రైస్తవులపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించకపోతే శాంతియుత ర్యాలీలు మానవహారాలు విడనాడి శాంతియుతంగానే రహదారులను స్తంభింప చేస్తామని ఆచంట నియోజకవర్గం నాలుగు మండలాల పాస్టర్లు స్త్రీల సమాజ విశ్వాసులు దళిత సంఘాలు ప్రజా సంఘాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా ప్రతినిధులను హెచ్చరించారు ఈ ర్యాలీలో పాస్టర్లు పాలపర్తి రాజబాబు జి సామ్యూల్ సన్ బి డేవిడ్ రాజు చౌవాకుల భరత్ కుమార్ గుత్తుల సాల్మన్ దొర వైదేవిద్రాజు ఎం జాషువా సునీల్ జి ఎస్ కుమార్, వై కిషన్ కుమార్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్ప రాజ్ ఉన్నమట్ల ముని బాబు రవిచంద్ర ఆచంట మాజీ ఎంపీపీ మట్ట ఆనంద్ కుమార్ సిపిఎం జిల్లా నాయకులు సిపిఎం జిల్లా నాయకులు కేతగోపాలం ఎస్ వి ఎన్ శర్మ పిల్లి చంటి 5వ జిల్లా అధ్యక్షురాలు కే పద్మజ సుబ్బరాజు వైయస్సార్సీపి నాయకులు విప్పర్తి ప్రభాకర్ రత్నకుమార్ సోషల్ మీడియా ప్రతినిధి పోతిమూడి రామచంద్రరావు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి 10 వేల నూట 16 విరాళం ఇచ్చిన జర్నలిస్ట్ ఉదయ భాస్కరరావు.



**పాలకొల్లు ఏప్రియల్ 1 ప్రజాజ్యోతి న్యూస్ :** మన తెలుగు తేజం జాతీయఅవార్డు గ్రహీత అక్షర దీక్ష జాతీయ అవార్డు గ్రహీత జిల్లా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత రంగస్థలం నటుడు దర్శకుడు ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులుగుమ్మలూరి ఉదయ భాస్కరరావు పాలకొల్లు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పదివేల 116 రూపాయల చెక్కునురాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా మంగళవారం పాలకొల్లుప్రెస్ క్లబ్ కార్యాలయంలో పాలకొల్లు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు విన్నకోట వెంకటరమణ సాంబశివరావు ట్రెజరర్ తోట రాంబాబు లకు జర్నలిస్టు ఉదయ భాస్కర రావు అందజేశారు ఈ కార్యక్రమంలో ఐజేయు సభ్యులు ముత్యాల శ్రీనివాస్ పిటి వెంకటేశ్వరరావు పడాల గోపి కృష్ణ కా పి శెట్టి గోపాలరావు మండల అప్పలరాజు బుడ్డి గోపి సిటీ కేబుల్ చిన్ని ఆరంభం పత్రిక ఎడిటర్ దుర్గేష్ చిన్న పత్రికల జిల్లా అధ్యక్షులు కాగిత సూర్యనారాయణ రాఘవ తమ్మినీడిమురళి శాంతారామ్ ఆంధ్రజ్యోతి గోపి ఏబీఎన్ జయ రామ కృష్ణ ఏడుకొండలు భవాని ప్రసాద్ స్టాలిన్ మానాపురం సత్యనారాయణ తదితరులు హాజరైనారు ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఉదయభాస్కర్ మంత్రి నిర్మల రామానాయుడు ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందించారు

## చైతన్యపురంలో తిరుచానూరు సిఐ ఆధ్వర్యంలో పల్లె నిద్ర





**ఏప్రియల్ 1,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** పోలీసుల మరింత నమ్మకం పెరగడానికి పల్లెనిద్ర అనే కార్యక్రమాన్ని చేపట్టిన విషయం విధితమే. ఈ క్రమంలో తిరుపతి జిల్లా, ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, చంద్రగిరి సబ్ డివిజినల్ ,డీఎస్పీ ప్రసాద్ సూచనల మేరకు, తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ తిరుపతి రూరల్ మండలం, చైతన్య పురం గ్రామం నందు మంగళవారం పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు ఈ నేపద్యంలో గ్రామస్తులతో మమేకమై ప్రజలకు పోలీసుల పట్ల ఉన్న భయాన్ని తొలగించి పోలీసులతో స్నేహభావాన్ని పెంపొందించారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో ఎక్కువగా జరుగుతున్న సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళల పై దాడులు జరుగుతున్న సమయంలో వాటిని ఎలా ఎదుర్కోవాలనే దానిపై మహిళలకు అవగాహన కల్పించారు. యువతి, యువకులు చెడు మార్గంలో వెళ్ళకుండా ఉండేందుకు వారికి మత్తుపదార్థాలపై అవగాహన కల్పించారు. మత్తుపదార్థాలు వాడకం వల్ల యువతి, యువకులు బంగారు భవిష్యత్ అంధకారం అవుతుందని తెలుపడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సాయినాథ్ చౌదరి,అరుణ, తిరుచానూరు స్టేషన్ సిబ్బంది మాజీ ఎంపీటీసీ అరుణాచలం వార్డ్ మెంబర్ రాజేంద్ర సుబ్రమణి రంజిత్ వెంకటరమణ నాయక్ యాక్ట్ ప్రసాద్ బాల గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఈ ఏడాది 6.5 శాతం వృద్ధి!




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత వృద్ధి రేటు 6.5 శాతంగా ఉండొచ్చని ఇవై ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. 2024-25లో 6.4 శాతంగా నమోదు కావొచ్చని అంచనా వేఇసంది. "ఎన్ఎస్ఒ గణంకాల ప్రకారం.. 2024-25లో 6.5 శాతం వృద్ధి నమోదవ్వా లంటే గడిచిన జనవరి-మార్చి త్రైమాసికంలో జిడిపి 7.6 శాతం పెరగాలి. దీన్ని సాధించాలంటే ప్రయివేటు తుది వినియోగ వ్యయం వృద్ధి 9.9 శాతంగా ఉండాలి. ఈ స్థాయిలో ఇటీవలి సంవత్సరాల్లో వృద్ధి నమోదు కాలేదు. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ మూలధన వ్యయం పెరగాల్సి ఉంది." అని ఇవై తెలిపింది. ప్రభుత్వం విద్యపై చేస్తున్న వ్యయాలు ప్రస్తుతం జిడిపిలో 4.6 శాతంగా ఉండగా, 2048 నాటికి 6.5 శాతానికి పెంచాలని ఇవై నివేదిక సూచించింది. ఆరోగ్యంపై 2021లో జిడిపిలో 1.1 శాతానికి సమానమైన నిధులు ఖర్చు చేయగా, 2048 కల్లా దీన్ని 3.8 శాతానికి చేర్చాల్సిన అవసరం ఉందని ఇవై ఇండియా చీఫ్ పాలసీ అడ్వైజర్ డికె శ్రీవాత్సవ సూచించారు.

## తెలంగాణ గ్రీన్ మొబిలిటీ విజన్‌లో భాగమైన 'విజ్జీ'



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రీన్ మొబిలిటీ విజన్‌లో భాగంగా డెలివరీ పార్ట్‌నర్ సంస్థ 'విజ్జీ' పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం తగ్గించేందుకు తన వంతుగా తమ రైడర్లకు ఇంధన వాహనాలకు బదులుగా ఈవీ బైక్‌లను అందించింది. గచ్చిబౌలిలోని కపిల్ టవర్స్‌లోని 'విజ్జీ' ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఐటీ శాఖ కార్యదర్శి జయేష్ రంజన్ రైడర్లకు తాళాలను అందించి, జెండా ఊపి ఈవీ బైక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా జయేష్ మాట్లాడుతూ ఈవీ వాహనాల విప్లవంలో తెలంగాణ ముందుందని, ప్రభుత్వం ఈవీ వాహనాలకు అనేక రాయితీలను ఇస్తుందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, ఈవీ విప్లవంలో 'విజ్జీ' భాగమైనందుకు జయేష్ అభినందించారు. దేశ వ్యాప్తంగా వివిధ ప్రధాన నగరాల్లో 'విజ్జీ'కు 15 వేల మందికి పైగా రైడర్లు ఉన్నారు. తొలి దశలో భాగంగా 200 ఈవీ బైక్‌లను రైడర్లకు 'విజ్జీ' అందించింది. విజ్జీ సీఈఓ బి.రవిచందర్ రెడ్డి, సీఎస్ఓ కంకణాల అభిషేక్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాహనాల మాయాజాలం..
# తగ్గిన పెట్రోల్, డీజిల్ డిమాండ్!

ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై సబ్సిడీ ఇవ్వడం, ఆదాయపు పన్నులో మినహాయింపు ఇవ్వడం వెనుక ఉన్న ప్రభుత్వ ఉద్దేశ్యం దాని ప్రభావం ఇప్పుడు నిజంగా కనిపిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు పెరగడం వల్ల దేశంలో పెట్రోల్, డీజిల్ డిమాండ్ పై ప్రభావం చూపడం ప్రారంభమైంది. ఎస్‌బీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. దేశంలో పెట్రోల్, డీజిల్ వినియోగం గణనీయంగా తగ్గింది. ఫిబ్రవరి 2025లో పెట్రోల్ వినియోగం 12 నెలల కనిష్ట స్థాయికి, అలాగే డీజిల్ వినియోగం 5 నెలల కనిష్ట స్థాయికి చేరుకుంది. నివేదిక ప్రకారం.. ఫిబ్రవరి 2025లో దేశంలో 31 లక్షల టన్నుల పెట్రోల్ వినియోగించగా, డీజిల్ వినియోగం 71 లక్షల టన్నులు. జనవరి 2025 డేటాతో పోలిస్తే ఫిబ్రవరిలో పెట్రోల్ వినియోగం 5.4 శాతం తగ్గింది. అదే సమయంలో డీజిల్ వినియోగం 5.1 శాతం తగ్గింది. అయితే గత ఏడాది ఫిబ్రవరి గణాంకాలతో పోలిస్తే, పెట్రోల్ వినియోగం 3.5 శాతం పెరగగా, డీజిల్ వినియోగం 1.2 శాతం తగ్గింది. దేశంలో సీఎన్‌జీ, హైబ్రిడ్, ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు పెరగడం వల్ల పెట్రోల్ డిమాండ్ తగ్గడానికి ప్రధాన కారణం. 2024 సంవత్సరంలో దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలలో 27 శాతం వృద్ధి కనిపించింది. డీజిల్‌ను ప్రధానంగా రవాణా అవసరాలకు ఉపయోగిస్తారు. ఈ రంగంలో తక్కువ మోటారు వాహనాల విభాగంలో పెద్ద సంఖ్యలో ప్రజలు విద్యుత్ వైపు మళ్లారు. దీనివల్ల డీజిల్ డిమాండ్ తగ్గింది. అదే సమయంలో ట్రక్, బస్సు విభాగంలో సీఎన్‌జీ, ఎన్ఎన్‌జీ మొదలైన విద్యుత్, ప్రత్యామ్నాయ ఇంధనాల వాడకం పెరుగుతోంది. అదే సమయంలో రైల్వేల డీజిల్ వినియోగం కూడా తగ్గింది. భారతదేశం ఇప్పటికీ ప్రతి సంవత్సరం తన పెట్రోలియం అవసరాలలో ఎక్కువ భాగాన్ని దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి అంటున్నారు. పెట్రోలియం కోసం దిగుమతులపై మన ఆధారపడటం 87 శాతానికి పైగా పెరిగింది.




## తొలిసారిగా వందేభారత్ రైలు..
# 38 సొరంగాలు.. 927 వంతెనలు దాటుకుంటూ..

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న కాత్రా నుండి కాశ్మీర్‌కు మొదటి వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించనున్నారు. దీనితో 272 కి.మీ. పొడవైన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్ట్ పూర్తవుతుంది. జమ్మూ రైల్వే స్టేషన్‌లో మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు జరుగుతున్నందున జమ్మూ-కాత్రా-శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మొదట కాత్రా నుండి నడుస్తుంది. రైలు లింక్ ప్రాజెక్ట్ గత నెలలో పూర్తయిందని అధికారులు తెలిపారు. జనవరిలో కాత్రా- కాశ్మీర్ మధ్య రైలు సేవను రైల్వే భద్రతా కమిషనర్ ఆమోదించారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ జమ్మూ అండ్ శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, ఈ ప్రాంతానికి ఆధునిక, సమర్థవంతమైన రైలు సేవలను అందిస్తుందని అధికారులు చెబుతున్నారు. దీని గురించి కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న ఉధంపూర్ చేరుకుంటారు. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనను ఆయన సందర్శించి ప్రారంభిస్తారు. దీని తర్వాత ఆయన కాత్రా నుండి వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తారని అన్నారు. దీనితో కాశ్మీర్‌కు ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ కోసం చాలా కాలంగా ఉన్న డిమాండ్ నెరవేరుతుంది. ప్రస్తుతం లోయలోని సంగల్దాన్, బారాముల్లా మధ్య, అలాగే కాత్రా నుండి దేశవ్యాప్తంగా ఉన్న గమ్యస్థానాల కు మాత్రమే రైలు సేవలు నడుస్తున్నాయని తెలిపారు. కాశ్మీర్‌ను రైలు ద్వారా అనుసంధానించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 1997లో ప్రారంభమైందని అధికారులు తెలిపారు. కానీ భౌగోళిక, భౌగోళిక, వాతావరణ సంబంధిత సవాళ్ల కారణంగా దీని పూర్తి ఆలస్యం అయింది. ఈ ప్రాజెక్టులో మొత్తం 119 కి.మీల పొడువునా 38 సొరంగాలు ఉండగా, వీటిలో 12.75 కి.మీల మేర నిర్మించిన టీ-49 సొరంగం అత్యంత పొడవైనది. అలాగే, ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో 927 వంతెనలు సైతం ఉన్నాయి. వీటిలో చీనాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెన కూడా ఉంది. దీని ఎత్తు 359 మీటర్లు కాగా, పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 35 మీటర్లు ఎక్కువ.



## ఆటోలో వెళ్లేందుకు రోజూ 30 రూపాయలు.. ఆలూ పరాటా అంటే ఇష్టం..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రతి సీజన్‌లో కొత్త తారలు పుట్టుకొస్తుంటారు. ఈసారి కూడా కొందరు కుర్రాళ్లు అరంగేట్రంలోనే తమ సంచలన ప్రదర్శనతో జట్టు విజయాల్లో భాగమవుతున్నారు. ముంబై ఇండియన్స్ స్క్వాడ్‌లో అలాంటి యువకెరటాలు ఇద్దరున్నారు. ఒకరు స్పిన్నర్ విఘ్నేశ్ పుతూర్ కాగా.. మరొకరు పేస్ సంచలనం అశ్వనీ కుమార్ 18వ సీజన్‌లో వరుస పరాజయాలతో అల్లాడుతున్న ముంబై జట్టు వాంఖడేలో అద్భుత విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడీ 23 ఏళ్ల పేస్ గన్. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్లను వణికిస్తూ 4 వికెట్లతో చెలరేగిన అశ్వనీ ఒక పేదింటి బిడ్డ. ఐపీఎల్ స్టార్‌గా ప్రశంసలు అందుకుంటున్న అశ్వనీది పంజాబ్. క్రికెటర్ అవ్వాలనుకున్న అతడి కలను నిజం చేసేందుకు అతడి తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారు. 'మాది పేద కుటుంబం. అయినా సరే మా అబ్బాయి కలను సాకారం చేయాలనుకున్నాం. మా స్తోమతకు మించిన ఖర్చు అని తెలిసినా సరే.. మా కుమారుడిని మొహాలీలోని పంజాబ్ క్రికెట్ అకాడమీలో చేర్పించాం. మా ఇంటి నుంచి 11 కిలోమీటర్ల దూరంలో ఉండేది స్టేడియం. అక్కడికి రోజూ సైకిల్ తొక్కుతూ స్టేడియం వెళ్లేవాడు. లేదంటే.. ఎవరినైనా లిఫ్ట్ అడిగేవాడు. కొన్నిసార్లు ఆటోలో స్టేడియానికి వెళ్లేవాడు. ఆటో కిరాయికి రూ.30 మాత్రమే ఇచ్చేవాడిని. మా కుటుంబ పరిస్థితి తెలిసిన అశ్వనీ ఎంతో కష్టపడి బౌలింగ్‌లో రాటుదేలాడు. వర్షం పడినా.. ఎండలు దంచినా ఏ రోజు కూడా ప్రాక్టీస్ మానేయలేదు. దేశవాళీలో అదరగొట్టాడు. ఇప్పుడు ఐపీఎల్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు' అని అతడి తండ్రి హర్కేశ్ కుమార్ వెల్లడించాడు.

**ఆ రెండూ ఇష్టంగా తింటాడు**

అరంగేట్రంలోనే 4-24తో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసి.. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్న అశ్వనీకి నచ్చిన ఫుడ్ ఏంటో తెలుసా?.. ఆలూ పరాటా. ఈ విషయం వాళ్ల అమ్మ చెప్పింది. 'మా అబ్బాయికి ఆలూ పరాటా అంటే ఇష్టం. అంతేకాదు శనగపిండితో చేసిన రొట్టెలు కూడా ఆవురుమంటూ లాగించేస్తాడు. ఐపీఎల్‌లో మా కుమారుడి బౌలింగ్‌ను అందరు పొగుడుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. మా ఊరు ఝంజేరిలోని ప్రతి ఒక్కరు అశ్వనీ ప్రతిభను కొనియాడుతున్నారు' అనిఅవుతున్నారు. నిరుడు షేర్ ఏ పంజాబ్ టోర్నమెంట్‌లో అశ్వనీ పంజాబ్ జట్టు బ్యాకప్ బౌలర్‌గా ఎంపికయ్యాడు. నెట్స్‌లో అతడి బౌలింగ్ ప్రదర్శనతో ముంబై ఇండియన్స్ స్కౌట్స్ బృందం దృష్టిలో పడ్డాడు. నిక్కచ్చిగా పదునైన యార్కర్లు వేసే అతడిని దుబాయ్లో జరిగిన మెగా వేలంలో రూ.30 లక్షలు పెట్టి కొనేసింది నీతా అంబానీ టీమ్. ముంబై నెట్స్‌లో అశ్వనీ సమర్థంగా బంతిని స్వింగ్ చేయడం గమనించిన కెప్టెన్ హార్దిక్ పాండ్యా%ా% అతడికి కోల్‌కతాతో మ్యాచ్‌లో డెబ్యూట్ క్యాప్ అందించానని మ్యాచ్ అనంతరం చెప్పాడు. పేస్ సెన్సేషన్‌గా ప్రశంసలు అందుకుంటున్న ఈ పంజాబీ కుర్రాడు తర్వాతి మ్యాచుల్లోనూ సత్తా చాటాలని మనసారా కోరుకుందాం.



## మనీశ్ పాండే అరుదైన ఘనత.. ధోని, రోహిత్ సరసన

ఐపీఎల్‌లో టీమిండియా వెటరన్, కోల్‌కతా నైట్ రైడర్స్ ఆటగాడు మనీశ్ పాండే అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్ ప్రారంభ సీజన్ నుంచి 18 వ సీజన్ వరకూ ప్రతీ సీజన్‌లోనూ మ్యాచ్ ఆడిన నాలుగో ప్లేయర్‌గా రికార్డులకెక్కాడు. ఐపీఎల్-2025లో సీజన్‌లో సోమవారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్ తరపున ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన పాండే.. ఈ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ రేర్ ఫీట్ సాధించిన జాబితాలో పాండే కంటే ముందు మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఉన్నారు. పాండే ఐపీఎల్ ప్రారంభ ఎడిషన్(2008)లో ముంబై ఇండియన్స్ అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత ఐపీఎల్-2009లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున పాండే సత్తాచాటాడు. అనంతరం 2011-2013 వరకు పూణే వారియర్స్ ఇండియాకు మనీశ్ ప్రాతనిథ్యం వహించాడు. 2014 ఐపీఎల్ సీజన్‌లో కేకేఆర్‌లోకి పాండే వచ్చాడు. ఆ ఏడాది కేకేఆర్ టైటిల్ సాధించడంలో పాండే కీలక పాత్ర పోషించాడు. 2014 నుంచి 2017 వరకు కేకేఆర్ తరపున ఆడిన పాండే.. అనంతరం సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి వచ్చాడు. 2018 నుంచి 2021 వరకు ఎస్ఆర్‌హెచ్‌కు పాండే ప్రాతినిథ్యం వహించాడు. 2022లో లక్నో సూపర్ జెయింట్స్, 2023లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున పాండే ఆడాడు. మళ్లీ ఇప్పుడు తన సొంతగూటికి పాండే చేరాడు. ఐపీఎల్‌లో మొత్తంగా 172 మ్యాచులు ఆడిన పాండే.. అందులో 3869 పరుగులు స్కోరు చేశాడు. ఇందులో ఒక సెంచరీ.. 22 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కాగా ధోనీ, కోహ్లి, రోహిత్‌లు మొత్తం 18 ఎడిషన్‌లలోనూ మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లు ఉన్నారు. ఇందులో కోహ్లి ఒక్కడే అన్ని మ్యాచ్‌లూ ఒకే ఫ్రాంఛైజీ తరపున ఆడాడు. ఈ టోర్నీ తొట్టతొలి సీజన్ నుంచి కోహ్లి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపునే ఆడుతున్నాడు.



# స్పోర్ట్స్

## 'వచ్చే వన్డే వరల్డ్ కప్ ఆడుతా'.. వీడ్కోలు వార్తలకు చెక్ పెట్టిన కోహ్లీ



భారత జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ అభిమానులకు తీపి కబురు చెప్పాడు. తన వీడ్కోలు గురించి ప్రచారమవుతున్న వదంతులను తోసిపుచ్చాడు. టీ20లకు రిటైర్మెంట్ పలికిన తాను వన్డేలకు అందుబాటులో ఉంటానని, వచ్చే వన్డే వరల్డ్ కప్‌లోనూ ఆడతానని చెప్పాడు విరాట్. ఐపీఎల్ 18వ సీజన్‌లో చెలరేగి ఆడుతున్న కోహ్లీ తాజాగా ఒక ఈవెంట్‌కు హాజరయ్యాడు. అక్కడ నిర్వాహకులు, అభిమానులు అతడిని 'మీ సుదీర్ఘ కెరియర్‌లో తర్వాతి పెద్ద అడుగు ఏంటీ?' అని అడిగారు. అందుకు.. తర్వాతి బిగ్ స్టెప్ అంటే.. ప్రస్తుతానికి కచ్చితంగా ఫలానా అని చెప్పలేను. కానీ, వచ్చే వరల్డ్ కప్ గెలవాలని ఉంది. అదే బహుశా నా కెరియర్‌లో మరో పెద్ద అడుగు అని బదులిచ్చాడు కోహ్లీ. అతడి సమాధానం విన్న అక్కడివారంతా చప్పట్లు కొడుతూ భారత స్టార్ ప్లేయర్‌కు మద్దతు తెలిపారు. వెస్టిండీస్ గడ్డపై నిరుడు టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన విరాట్.. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. సఫారీలను ఓడించి ట్రోఫీ గెలుపొందిన తర్వాత భావోద్వేగానికి గురైన అతడు.. పొట్టి ఫార్మాట్ నుంచి వైదొలుగుతున్నట్టు ప్రకటించాడు. అతడిని అనుసరిస్తూ కెప్టెన్ రోహిత్ శర్మ, రవీంద్ర జడేజాలు టీ20లకు వీడ్కోలు పలికారు. అప్పటి నుంచి వన్డేలు, టెస్టులకు మాత్రమే అందుబాటులో ఉంటున్నారీ సీనియర్ త్రయం. అయితే.. ఈ మధ్యే ఈ ముగ్గురి సెంట్రల్ కాంట్రాక్ట్‌లో మార్పులు తథ్యమనే వార్తలు వినిపించాయి. ప్రస్తుతం ఏ ప్లస్ విభాగంలో ఉన్న విరాట్, రోహిత్, జడ్డూలను ఏ కేటగిరీ ఆటగాళ్లుగా పరిగణించాలని బీసీసీఐ భావిస్తుందనే కథనాలు ప్రసారమయ్యాయి. ఈ నేపథ్యంలో తాను దక్షిణాఫ్రికా, జింబాబ్వే సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న 2027 వన్డే వరల్డ్ కప్‌లో ఆడాలని భావిస్తున్నట్టు విరాట్ చెప్పడంతో రిటైర్మెంట్ ఇప్పట్లో లేనట్టే అని అభిమానులు మురిసిపోతున్నారు. ప్రస్తుతం 36 ఏళ్లున్న కోహ్లీ.. ఫిట్‌నెస్ రీత్యా, ఫామ్ రీత్యా.. వరల్డ్ కప్ టోర్నీలో ఆడేందుకు అన్ని విధాలా అర్హుడే. ఇప్పటికే 2011 వన్డే వరల్డ్ కప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీ, ఈమధ్యే ఛాంపియన్స్ ట్రోఫీ గెలుపొందిన జట్టులో సభ్యుడైన విరాట్ మరొక వరల్డ్ కప్ ఆడి.. ట్రోఫీని ముద్దాడితే చూసి తరించాలని ప్రతి ఒక్కరి కోరిక.



# వాళ్ల కోసం ఎంత త్యాగం చేసినా తప్పులేదు: కల్యాణ్ రామ్

“అర్జున్ సన్నాఫ్ వైజయంతి’ సినిమాలోని అమ్మ పాత్రకి విజయశాంతిగారు ఒప్పుకోవడం వల్లే నేను ఈ సినిమా చేశాను. అమ్మలను గౌరవించడం మన బాధ్యత. వాళ్ల కోసం ఎంత త్యాగం చేసినా తప్పులేదు. మా సినిమాని అమ్మలందరికీ అంకితం ఇస్తున్నాం” అని హీరో కల్యాణ్ రామ్ అన్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో కల్యాణ్‌రామ్, సయీ మంజ్రేకర్ జోడీగా, విజయశాంతి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘అర్జున్ సన్నాఫ్ వైజయంతి’. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రం త్వరలో రిలీజ్ కానుంది. అజనీష్ లోకనాథ్ సంగీతం అందించిన ఈ సినిమాలోని ‘నాయాల్ది..’ అంటూ సాగే పాట లిరికల్ వీడియోను సోమవారం నరసరావుపేటలో రిలీజ్ చేశారు మేకర్స్. రఘురాం సాహిత్యం అందించిన ఈ పాటని నకాష్ అజీజ్, సోనీ కొమాండూరి పాడారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో కల్యాణ్ రామ్ మాట్లాడుతూ%-%“ఈ వేడుక చూస్తుంటే పాట రిలీజ్‌లా లేదు.. ‘అర్జున్ సన్నాఫ్ వైజయంతి’ సక్సెస్‌మీట్‌లా ఉంది” అన్నారు. “పల్నాటి పౌరుషం కల్యాణ్‌రామ్‌గారి క్యారెక్టర్‌లో కనిపిస్తుంది” అన్నారు ప్రదీప్ చిలుకూరి. “ఈ సాంగ్‌ను పల్నాడులో లాంచ్ చేయడం చాలా గర్వంగా ఉంది” అని అశోక్ వర్ధన్ చెప్పారు.

ఎన్టీఆర్.. సీఎం..సీఎం

ఈ పాట ఈవెంట్‌కి కల్యాణ్‌రామ్ వచ్చింది మొదలు ఎన్టీఆర్ సీఎం అంటూ అభిమానులు పెద్దగా నినాదాలు చేశారు. హీరో ఎన్టీఆర్ ఫ్లెక్సీని ప్రద ర్శిస్తూ సీఎం.. సీఎం.. అనే నినాదాలతో హెూరెత్తించారు.



# పా.రంజిత్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన అక్కినేని కోడలు!

అక్కినేని కోడలు, నటి శోభితా ధూళిపాళ్ల బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. పెళ్లికి ముందు బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ నాగచైతన్యతో పెళ్లి అనంతరం కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది ఈ భామ. తమిళ ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ ఒక సినిమాను తెరకెక్కించబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా శోభితా ధూళిపాళ్లకు అవకాశం దక్కినట్లు తెలుస్తుంది. తమిళ అగ్ర దర్శకుడిలలో పా.రంజిత్ ఒక్కడు. అట్టకత్తి మద్రాస్, కబాలి, కాలా, సర్పాట్ట పరంబరై, తంగలాన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు రంజిత్. అయితే తంగలాన్ తర్వాత రంజిత్ వెట్టువం (%ఎవ్‌బఋుఎ%) అనే ఒక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దినేశ్ హీరోగా నటించబోతుండగా.. ఆర్య విలన్ పాత్రలో నటించనున్నాడు. అట్టకత్తి చిత్రం తరువాత వీరి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమాలోనే శోభితా ధూళిపాళ్లను హీరోయిన్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే శోభితకు ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.



# ఆ లిప్ లాక్ సీన్ వలన సిమ్రాన్ జీవితంలో బ్రేకప్ స్టోరీనా?

అందాల ముద్దుగుమ్మ సిమ్రాన్ సిమ్రాన్.. ఇప్పటి తరానికి తెలీదు కానీ.. అసలు ఒకప్పుడు సిమ్రాన్ అంటే సంచలనం. 90,2000ల దశకాల్లో సిమ్రాన్ అంటే అభిమానులు పిచ్చెక్కిపోయేవారు. హీరో ఎవరా అని కూడా ఆలోచించకుండా సిమ్రాన్ కోసమే ప్రేక్షకులు థియేటర్స్‌కి వెళ్లేవారు.. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున, మహేష్ బాబు వంటి హీరోలతో నటించి స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది సిమ్రాన్. సమరసింహా రెడ్డి, నరసింహ నాయుడు, కలిసుందాం రా వంటి హిట్ సినిమాలతో తెలుగులో తన స్థాయిని పెంచుకున్న సిమ్రాన్, కోలీవుడ్‌లోను స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. అయితే ఆమెకి సంబంధించి అనేక గాసిప్‌లు నెట్టింట హల్‌చల్ చేశాయి. సిమ్రాన్, ముందుగా విజయ్‌తో ప్రేమలో ఉందని, , ఆ తర్వాత రాజు సుందరం అనే కొరియోగ్రాఫర్‌తో రిలేషన్ పెట్టుకుందని, వారద్దరి మధ్య సీక్రెట్ ఎంగేజ్‌మెంట్ కూడా జరిగిందని, కాకపోతే కొన్ని కారణాల వలన కొన్నాళ్లకే ముగిసిందని టాక్. అయితే సిమ్రాన్ రాజు సుందరంని చాలా గాఢంగా ప్రేమించింది కాని, తమ ప్రేమను పెళ్లిగా మార్చుకోలేపోయిందని అంటారు. అందుకు దీనిని కారణంగా కూడా చూపిస్తున్నారు. సిమ్రాన్ అప్పట్లో కమల్ హాసన్‌తో వరుస సినిమాల్లో నటించింది. బ్రహ్మచారి, పంచతంత్రం, పమ్మల్ కె.సంబంధం వంటి సినిమాల్లో నటించగా, ఆ సమయంలో కమల్ హాసన్‌తో కూడా రిలేషన్ షిప్ మెయింటైన్ చేసిందనే ప్రచారం నడిచింది. అయితే బ్రహ్మచారి అనే సినిమాలో కమల్ హాసన్‌తో లిప్‌లాక్ సీన్ చేయడం రాజు సుందరంతో ఆమె సంబంధాన్ని దెబ్బతీసిందని అప్పట్లో ఎన్నో వార్తలు వచ్చాయి. సిమ్రాన్‌ను కమల్‌కు దూరంగా ఉండాలని రాజ సుందరం ఆదేశించిన ఆమె కమల్‌తో క్లోజ్‌గా మూవ్ కావడంతోనే రాజ సుందరం బ్రేకప్ చెప్పినట్టు అప్పుడు జోరుగా ప్రచారం సాగింది. మరోవైపు కమల్ హాసన్, సారిక నుంచి విడిపోయిన తర్వాత సిమ్రాన్‌తో ప్రేమలో పడ్డారని, అయితే ఇద్దరి మధ్య కొన్ని భిన్నాభిప్రాయాలు రావడం వల్ల.. కమల్ హాసన్ తన ప్రేమను గౌతమీతో కంటిన్యూ చేశారనే ప్రచారం కూడా సాగింది. ఇక రాజ సుందరంతో బ్రేకప్ తర్వాత సిమ్రాన్ దీపక్ బగ్గా అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. ప్రస్తుతం తమిళంలో పలు షోలకు సిమ్రాన్ జడ్జీగా వ్యవహరిస్తున్నారు.

# టాలెంట్‌తో పనిలేదు.. అలాంటి వాళ్లకే ఛాన్సులు ఇస్తున్నారు

టాలెంట్ ఎంత ఉన్నా సరే చిత్రపరిశ్రమలో రాణించడం చాలా కష్టమని ఢిల్లీ బ్యూటీ ‘పాయల్ రాజ్‌పుత్’ అన్నారు. దర్శకుడు అజయ్ భూపతి సినిమాతో ప్రేక్షకులను మెప్పించిన ఈ బ్యూటీ హిట్ కొట్టింది. ఈ సినిమాతోనే ఆమె తెలుగు వారికి దగ్గరైంది. ఈ మూవీ తర్వాత ఆమె వరుస సినిమాలు చేసినప్పటికీ ఏదీ ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. అయితే, చాలారోజుల గ్యాప్ తర్వాత వచ్చిన ‘మంగళవారం’ సినిమాలో తన నటనతో విశ్వరూపం చూపింది. ఈ సినిమా భారీ విజయం అందుకోవడమే కాకుండా ఒక నటిగా ఆమెకు మంచి మార్కులే పడ్డాయి. ‘మంగళవారం’లోని నటనకు గాను జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఉత్తమ నటిగా పాయల్ అవార్డ్ అందుకుంది. అయితే, ఈ సినిమా తర్వాత ఆమెకు భారీ ఛాన్సులు వస్తాయని అందరూ ఆశించారు. కానీ, అలాంటిది ఏమీ జరగలేదు. ఈ క్రమంలో తాజాగా ఇండస్ట్రీపై పాయల్ ఒక పోస్ట్ చేసింది. ఒక నటిగా రాణించడం అనేది అన్నింటికంటే చాలా కష్టంతో కూడుకున్న విషయం. ప్రతిరోజు కూడా అనిశ్చిత భారంతోనే మొదలౌతుంది. ఎందుకంటే నేను ప్రతిరోజూ ప్రతిభను కప్పివేసే నెపోటిజం (బంధుప్రీతి ), పక్షపాతంతో నిండి ఉన్న ప్రపంచంలోకి అడుగుపెడుతున్నాను. నాకొక సందేహం ఉంది. నేను అంకితభావంతో ఎంతో కష్టపడుతున్నప్పటికీ వెలుగులు కనిపించడం లేదు. ఆధిపత్యం చెలాయించే ఈ ప్రపంచంలో నిజంగానే రాణించగలనా అనే సందేహం వస్తుంది. అవకాశాలు వచ్చినట్టే వచ్చే చేయి జారిపోతున్నాయి. కొందరు తమ ఇంటిపేరు ఉపయోగించుకొని ఛాన్సులు తెచ్చుకుంటే మరికొందరు సరైన ఏజెంట్స్ ద్వారా దక్కించుకుంటున్నారు. ఇలాంటివి నేను చాలా గమనించాను. ఇలాంటి ప్రదేశంలో నేను రాణించగలనా అనే సందేహం వస్తుంటుంది.’ అని పాయల్ అన్నారు. మంగళవారం (2023) తర్వాత పాయల్ రాజ్‌పూత్ మరో సినిమా నటించలేదు. అంతటి భారీ విజయాన్ని అందుకున్న ఆమెకు అవకాశాలు రాకపోవడం ఏంటి అంటూ నెటిజన్లు కామెంట్ల రూపంలో తెలుపుతున్నారు. కాస్త ఓపిక పడితే తప్పకుండా మంచి ఛాన్సులు వస్తాయని సోషల్‌మీడియా ద్వారా ఆమెకు చెబుతున్నారు. పాయల్ ట్వీట్‌ను తమ అభిమాన హీరోలు, దర్శకులకు ట్యాగ్ చేస్తూ ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ రిక్వెస్ట్ చేయడం విశేషం. అలా పాయల్‌పై తమ అభిమానాన్ని చాటుతున్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com